www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 25-1-2025 | సంపుటి: 21 | సంచిక: 126 | పేజీలు: 12 + 12వెల: రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

- ఫైల్ (నినాదం)

జగన్ పాలనపై నీతి ఆయోగ్ రిపోర్టు

- గత జగన్ పాలనలో ఆర్థిక, ఆరోగ్యం అత్యంత దయనీయం
- నివేదికను విడుదల చేసిన చైర్మన్ అరవింద్ పనగడియా

గత జగన్ పాలనలో ఏపీ ఆర్థిక, ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉందని నీతి ఆయోగ్ వెల్లడించింది. 2022-23లో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడిందని, ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉందని నీతి ఆయోగ్ పేర్కొంది. ఈ మేరకు 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటాను నీతి ఆయోగ్ విడుదల చేసింది. 2022-23 ఆర్థిక ఏడాదిలో 17వ స్థానంలో నిలిచినట్లు డేటాలో నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఆర్థిక ఆరోగ్యంలో ఒడిశా అద్భుతంగా ఉందని, తర్వాత స్థానంలో ఛత్తీస్‌గఢ్ ఉండగా... 8వ స్థానంలో తెలంగాణ.. ఆంధ్రప్రదేశ్ కంటే పంజాబ్ మినహా... మిగిలిన అన్నిరాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య స్థితి బావుందని నివేదికలో పొందుపరిచింది. నాణ్యతతో కూడిన ఖర్చులు, రెవెన్యూ సమీకరణ, ఆర్థిక హేతుబద్ధత, అప్పుల జాబితా, అప్పులు తిరిగి చెల్లించగలిగే సామర్థ్యం వంటి అంశాలపై నీతి ఆయోగ్ కమిటీ అధ్యయనం చేసింది. నీతి ఆయోగ్ నివేదికను 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియా విడుదల చేశారు.

విద్యార్థిని అత్యాచారం కేసు.. పక్షవాతం అంటూ..

నిందితుడి నాటకం

ఆరుగురు పోలీసులతో సంబంధం

చెన్నై, (నినాదం): అన్నావర్సిటీ విద్యార్థినిపై అత్యాచారం కేసు ప్రధాన నిందితుడు జ్ఞానశేఖరన్‌తో అడయార్‌కు చెందిన ఆరుగురు పోలీసులకు సంబంధాలున్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణలో వెల్లడైంది. రెండు రోజుల క్రితం జైలులో ఉన్న జ్ఞానశేఖరన్ పక్షవాతం వచ్చినట్లు నేలపై పడి దొర్లగా, చూసిన పోలీసులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం స్టాన్లీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అతడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాడని, మూర్ఛవ్యాధి, పక్షవాతం లేదని ప్రకటించారు. దీంతో జ్ఞానశేఖరన్ జైలు నుండి పారిపోయేందుకు పథకంవేసి మూర్ఛవచ్చినట్లు నటించాడని పోలీసులు తెలుసుకున్నారు. ఆ తర్వాత ప్రత్యేక దర్యాప్తు బృందంలోని మహిళా ఐపీఎస్ అధికారులు జ్ఞానశేఖరన్‌ను రహస్య ప్రదేశానికి తీసుకెళ్లి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జ్ఞానశేఖర్‌కు అడయార్ ప్రాంతానికి చెందిన ఆరుగురు పోలీసులతో సన్నిహిత సంబంధాలున్నాయని, వారి సహాయంతోనే అతడు నేరాలకు పాల్పడ్డాడని గుర్తించారు. ఆ ఆరుగురు పోలీసులను గుర్తించి వారి సెల్‌ఫోన్లను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

కోరిక తీర్చాలని .. 2

- ఇంటికెళ్లి మరీ మహిళా ఉద్యోగిని అడిగిన అధికారి..
- ఆఫీసుకొచ్చి చితకబాదిన భర్త

రూ.83వేలు దాటిన పుత్తడి..

Gold Rates



న్యూఢిల్లీ, (నినాదం): బులియన్ మార్కెట్‌లో బంగారం బుల్ పరుగులు తీస్తోంది. శుక్రవారం వరుసగా ఎనిమిదో రోజు 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 వృద్ధితో ఫస్ట్‌టైం రూ.83 వేల మార్క్‌ను దాటేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితుల నేపథ్యంలో శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర రూ.200 పెరిగి రూ.83,100లతో తాజా జీవిత కాల గరిష్ట రికార్డు నమోదు చేసింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 వృద్ధితో రూ.82,700 జీవిత కాల గరిష్టాన్ని తాకింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,500 వద్ద ముగిసింది. మరోవైపు, కిలో వెండి ధర శుక్రవారం రూ.500 వృద్ధి చెంది రూ.94,000 లకు చేరుకుంది.

జగన్‌కు కృతజ్ఞతలు

Good Bye to YSRCP

విజయసాయి రాజకీయ కలకలం

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన

- రాజ్యసభకు కూడా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి
- తనను ఆదరించిన జగన్‌కు కృతజ్ఞతలు

అమరావతి, (నినాదం): రాజకీయాల నుంచి తప్పుకొంటున్నట్లు వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యత్వానికి ఈనెల 25న రాజీనామా చేస్తున్నట్లు ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీకాలం 2028 జూన్ వరకు ఉంది. మరో మూడేళ్లు పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా ప్రకటన చేయడం వైకాపాలో కలకలం రేపింది. 'ఏ రాజకీయ పార్టీలో చేరను. వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చేయలేదు.

➤ 2వ పేజీలో..

ఎపిలో క్లీన్ ఎనర్జీదే ఇక కీలక పాత్ర

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

విజయవాడ, (నినాదం): రాబోయే ఐదేళ్ల కాలంలో ఏపీ మొత్తం క్లీన్ ఎనర్జీనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాంక్లేవ్ - 2025లో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతీ ఇంట్లో ఒక వ్యక్తి ఉద్యోగస్తుడై ఉండాలని నాడు చంద్రబాబు నాయుడు సంకల్పించారని అన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి చేసిన ఐటీ రంగంతో తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రీన్ ఎనర్జీతో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుందని తెలిపారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

➤ 2వ పేజీలో..

2వవారం నుంచి రాజధాని పనులు

నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తి

పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

- రాజధానిలో శాశ్వత సచివాలయం
- ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచాం
- తమపై కక్షతోనే గత ప్రభుత్వం నిర్మాణాలు నిలిపివేత
- విద్యుత్‌లైన్‌లు, డ్రైనేజీలు, నీటిపైపులు తన్నీ అండర్ గ్రౌండ్‌లో..

- అమరావతి, (నినాదం)

ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులను ప్రారంభిస్తామని మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ ప్రకటించారు. రాజధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. టవర్లు, హైకోర్టు రాష్ట్ర ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ వద్ద జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలలోగా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమైందన్నారు.

2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5లో ఒకటిగా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు,ఉద్యోగులు,జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపాయింట్‌మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. తమపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతోపాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా చేయాలని డిజైన్ చేశామన్నారు. రాష్ట్రస్థాయి అధికారులు అందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్

టవర్‌లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్ళలో పెట్టేసిందని ఆరోపించారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్‌లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్‌లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తాన్ని అడవిగా మార్చేసిందని విమర్శించారు. న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభం ఆలస్యం అయిందని, ఇప్పటి వరకూ మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామన్నారు. జనవరి నెలాఖరు లోగా అన్నీ పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఎ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దోచేసిన నల్లడబ్బుతో

చేస్తావా? 02

పాపాలన్నీ చేసేసి ఇప్పుడు రాజీనామా.?!

అమరావతి, (నినాదం): వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. తన చివరి ట్వీట్ అని తెలిపారు. విజయసాయిరెడ్డి రాజీనామాపై తెలుగుదేశం సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి పాపాలన్నీ చేసేసి ఇప్పుడు రాజీనామాతో రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించడం విచిత్రంగా ఉందని అన్నారు. సేద్యం చేస్తానంటున్నావ్.. దోచేసిన నల్లడబ్బుతో చేస్తావా..ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పుడు నువ్వు సేద్యంలో దిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూడుస్తారని ప్రశ్నించారు.

దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి

అమరావతి, (నినాదం): ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. .

➤ 2వ పేజీలో..

బాబు దావోస్ పర్యటన

అట్టర్ ఫ్లాప్..

మాజీ మంత్రి రోజా

02

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన అట్టర్ ఫ్లాప్ అని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్‌కే రోజా ఆరోపించారు. భారీ ఆశలతో దావోస్ వెళ్లిన చంద్రబాబు బృందం వట్టి చేతులతో తిరిగి వచ్చిందని విమర్శించారు. శుక్రవారం నగరిలో ఆమే మీడియా సమావేశంలో మాట్లాడుతూ పక్కనున్న రాష్ట్రాలకు భారీగా పెట్టుబడులు వస్తుంటే చంద్రబాబు కట్టుకథలతో ఏపీకి వస్తోందని ఆరోపించారు.

ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం.. జన్మతః పౌరసత్వం రద్దును అడ్డుకున్న కోర్టు

- వాషింగ్టన్, (నినాదం)

అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి తొలిదెబ్బ తగిలింది. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కు ను ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

02

మహాకుంభమేళాపై విదేశీయుల ఆసక్తి
భారీగా తరలి రావడంతో పెరిగిన ఆదాయం

ప్రయాగ్‌రాజ్, (నినాదం): 144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి..

రథసప్తమికి తిరుమలలో భారీగా ఏర్పాట్లు

- ఉదయం సూర్యప్రభ .. సాయంత్రం చంద్రప్రభ వాహనం
- అధికారులతో కలసి పరిశీలించిన ఇవో
- విఐపి బ్రేక్ దర్శనలకు అనుమతి ఉండదని వెల్లడి

తిరుమల, (నినాదం): ఫిబ్రవరి 4వ తేదీన తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. రథసప్తమి రోజున ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప స్వామి వారు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్ల పరిశీలించారు. రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసినట్లు ఈవో పేర్కొన్నారు. అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ ఉండవని, ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశామని వివరించారు. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3న ఎలాంటి సిఫార్సు లేఖలు

స్వీకరించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని కోరారు. ఈ సమీక్షలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.తిరుమలలో మినీ బ్రహ్మోత్సవాల తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. రథసప్తమి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అదనపు ఈవో, వివిధ విభాగాల అధికారులతో ఈవో సమీక్షించారు. భక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించే, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం.. అదనపు ఈవో వెంకయ్యచౌదరి, అధికారులతో కలిసి తిరుమల మాడవీధుల్లో ఏర్పాట్లను ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. 'శ్రీవారి ఉత్సవాల్లో రథసప్తమి అత్యంత ముఖ్యమైనది. ఏటా శుక్లపక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకకు సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. వేడుకల్లో భాగంగా స్వామివారు సప్త వాహనాలపై భక్తులకు దర్శనమిస్తారు. ఫిబ్రవరి 4న ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో రథసప్తమి వేడుకలు ప్రారంభమవుతాయి. అదే రోజు రాత్రి చంద్రప్రభ వాహనసేవతో శ్రీమలయప్పస్వామివారి వాహన సేవలు ముగుస్తాయి' అని ఈవో తెలిపారు.

మాపై కక్షతో అమరావతిని అడ్డుకున్నారు

- అడ్డంకులను అధిగమించి మూడేళ్లలో పూర్తి చేస్తాం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

అమరావతి, (నినాదం): మాపై కక్షతో గత జగన్ ప్రభుత్వం అమరావతి నిర్మాణాలను ఆపేసిందని మంత్రి నారాయణ అన్నారు. అయితే అడ్డంకులను అధిగమించి మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యాధునిక నగరంగా అమరావతిని రూపొందిస్తామని అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి.. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు.ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రాజధానిని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి.. మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్రస్థాయి అధికారులందూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశాం. విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అండర్ గ్రౌండ్‌లో ఉండేలా డిజైన్ రూపొందించాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

ప్రసిద్ధి ఆలయాలను సందర్శిస్తున్న ప్రియాంక చోప్రా

ఇందుకు సంబంధించిన వీడియోని పీసీ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. పొగమంచుకు సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ప్రస్తుతం ఈ బ్యూటీ ఎస్-ఎస్ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనిక్కారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట. ప్రియాంకా చోప్రా.. ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిందని నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ఇదే నిజమైతే ఐదేళ్ల తర్వాత ప్రియాంకా చోప్రా చేయబోతున్న భారతీయ సినిమా ఎస్ఎస్ఎంబీ 29 కానుంది. అయితే, దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇక రాజమౌళితో సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు.

ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగే..

- అన్నిరంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ, (నినాదం): కూటమి ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 51 లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర గృహ నిర్మాణం; సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.. నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల శివారు లక్ష్మీపురంలో హౌసింగ్ కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు

రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మంత్రి పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సం౦ర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ రాత్రనక పగలనకా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ప్లలెల్లో రహదారులు, డ్రైనేజీ తదితర వ్యవస్థలను ఆధునికీకరించడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఒక పద్ధతి ప్రకారం, సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై నమ్మకంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గూగుల్, టీసీఎస్, రిలయెన్స్ వంటి పెద్ద సంస్థలతో చేసిన చర్చలు ఫలిస్తున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు.

జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్?

రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ యోచన

ముంబై, (నినాదం): : దావోస్ సదస్సులో పలు దిగ్గజ కంపెనీలో భారత్‌లో డేటా సెంటర్‌ల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద డేటా సంటర్లకు ఒప్పందాలు జరిగాయి. ఇదే సమయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే ఇదో పెద్ద విప్లవాత్మక అడుగుగా భావించాలి. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఏఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్.. ఏఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమ మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకొన్నట్లే ముందుకు సాగితే ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగవచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయిగా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరుత్పాదక ఇంధనం, ఏఐ రంగంలో కీలక పాత్ర పోషించనుంది.

బాబు దావోస్ పర్యటన అట్టర్ ఫ్లాప్ : మాజీ మంత్రి రోజా

అమరావతి, (నినాదం): ఏపీ సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన అట్టర్ ఫ్లాప్ అని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్‌కే రోజా ఆరోపించారు. భారీ ఆశలతో దావోస్ వెళ్లిన చంద్రబాబు బృందం వట్టి చేతులతో తిరిగి వచ్చిందని విమర్శించారు. శుక్రవారం నగరిలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ పక్కనున్న రాష్ట్రాలకు భారీగా పెట్టుబడులు వస్తుంటే చంద్రబాబు కట్టుకథలతో ఏపీకి వస్తోందని ఆరోపించారు. ప్రత్యేక విమానాలు, సూట్లు, బూట్ల పేరుతో కోట్లు ఖర్చు పెట్టినా కాని ఫలితం సాధించలేకపోయారని పేర్కొన్నారు. దావోసులోనూ పెట్టుబడిదారులను మభ్యపెట్టాలని చూసిన వారు పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగంతో భయపడి పెట్టుబడుదారులు ముందుకు రావడం లేదని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్‌ను దావోస్‌కు ఎందుకు తీసుకెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. పవన్ వస్తే లోకేష్ స్థాయి తగ్గిపోతుందని భయపడి తీసుకెళ్లలేదని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు వస్తారని నిలదీశారు. వైఎస్ జగన్ హయాంలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండడంతో రాష్ట్రంలో పెట్టుబడులు దండిగా వచ్చాయి. మూడుపోర్టులు మచిలిపట్నం, మూలపట్నం, రామయపట్నం పనులు చేపట్టారని, భోగపట్నం ఎయిర్‌పోర్టు పనులను 35 శాతం పూర్తి చేయించారని అన్నారు.

ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

రాజమండ్రి, (నినాదం): జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమెక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

అమరావతి, (నినాదం): ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. మన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు.

23 ఏకలవ్య విద్యాలయాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

ఫిబ్రవరి 16లోగా ఆన్‌లైన్ చేసుకోవాలి

హైదరాబాద్, (నినాదం: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, విద్య అందిస్తారు. ఇంగ్లిస్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్‌తో విద్యాబోధన చేస్తారు. గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన, పాక్షిక సంచార గిరిజన, డీనోటిఫైడ్ ట్రైబ్ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ద్వారా వీటిల్లో అడ్మిషన్లు ఇస్తారు. తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఈఎంఆర్ఎస్ సెలెక్షన్ టెస్ట్ (ఈఎంఆర్ఎస్ఎస్‌టీ)- 2025 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి ఏకలవ్య ఆదర్శ గురుకుల స్కూల్‌లో ఆరో తరగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 23 విద్యాలయాల్లో 1,380 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 690 బాలురు, 690 బాలికలకు సీట్లు కేటాయిస్తారు. ఏకలవ్య గురుకులాల్లో ఆరో తరతగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా 2023-24 లేదా 2024-25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్‌లో 5వ తరగతి చదివి లేదా చదువుతూ ఉండాలి. ఇంటిపద్ద ఐదో తరగతి చదివిన విద్యార్థులు కూడా అర్హులే. అలాగే విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షన్నరకు మించకూడదు. విద్యార్థుల వయసు మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే మార్చి 31, 2012 నుంచి మార్చి 31, 2015 మధ్య జన్మించి ఉండాలి. రాత పరీక్షలో వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీలో 50 ప్రశ్నలు, అరిథ్‌మెటిక్‌లో 25 ప్రశ్నలు, తెలుగు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించాలి. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. మార్చి 31, 2025న ఫలితాలు వెల్లడిస్తారు. మొదటి దశ ప్రవేశాలు మార్చి 31, 2025 నుంచి ప్రారంభమవుతాయి.

రాజమండ్రి విమానాశ్రయంలో ప్రమాదం

క్రెయిన్ తెగిపడి..

రాజమండ్రి, (నినాదం): రాజమండ్రి విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో ప్రమాదం చోటు చేసుకుంది. క్రెయిన్ వైర్ తెగి టర్మినల్ భాగం కిందపడింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులకే నూతన టెర్మినల్ భవన నిర్మాణం వద్ద ఈ ప్రమాదం జరిగింది. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కొంత మంది కార్మికులు స్టీల్ స్ట్రక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక స్టీల్ స్ట్రక్చర్ కిందకు కూలిపోయింది. దీనిపై ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ భవనానికి సంబంధించిన స్టీల్ స్ట్రక్చర్ కొంతభాగం నేలకొరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని.. ఇది పెద్ద ప్రమాదమేమీ కాదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ వెల్లడించారు.

దేవాదాయశాఖ కమిషనర్ నియామకంపై పిటిషన్

థర్డ్‌పార్టీ పిటిషన్‌పై హైకోర్టు అసంతృప్తి

అమరావతి, (నినాదం): ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్‌గా కె.రామచంద్రమోహన్ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు పట్ల న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రామచంద్రమోహన్ పోస్టింగ్‌తో ఎవరికైనా అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయించాల్సింది వాళ్లు కదా? థర్డ్ పార్టీ ఎలా పిటిషన్ దాఖలు చేస్తుందని ప్రశ్నించారు. పిటిషన్‌పై ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయమూర్తి.. సర్వీస్ మ్యాటర్స్ పరిశీలించే బెంచ్‌కి ఈ పిటిషన్‌ను పంపాలని సూచించారు. హైకోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో దేవాదాయశాఖ ప్రస్తుత కమిషనర్ సత్యనారాయణ రిలీవ్ అయ్యే అవకాశముంది. నాలుగు రోజుల కిందట జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో దేవాదాయశాఖ కమిషనర్, ఆ శాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సత్యనారాయణను బీసీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో దేవాదాయ శాఖ కమిషనర్‌గా రామచంద్ర మోహన్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన్ను ఎలాగైనా దేవాదాయ కమిషనర్ పదవి చేపట్టనివ్వకుండా కొందరు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు అర్హత లేదంటూ హైకోర్టులో గురువారం ఒకరు పిటిషన్ వేశారు. గతంలో సింహాచలం భూముల కేసులో ఆయన్ను ప్రభుత్వానికి సరెండర్ చేశారని, సస్పెండ్ కూడా అయ్యారని, విజిలెన్స్ విచారణ జరుగుతోందని, అప్పట్లో కోర్టును తప్పుదోవ పట్టించి మళ్లీ ఉద్యోగంలో చేరారని అందులో ప్రస్తావించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది.

విజయసాయి రాజీనామాపై టీడీపీ నేతలు ఏమన్నారంటే

అమరావతి, (నినాదం): వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా విజయసాయి రెడ్డి.. ఇదే తన చివరి ట్వీట్ అని తెలిపారు. అయితే విజయసాయి రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం.. ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. అయితే ఈ విషయంపై టీడీపీ నేతలు స్పందించారు. వైసీపీ నేత, విజయసాయిరెడ్డి రాజీనామాపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.విజయసాయి రెడ్డి పాపాలన్నీ చేసేసి ఇప్పుడు రాజీనామాతో రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించడం విచిత్రంగా ఉందని అన్నారు. సేద్యం చేస్తానంటున్నావ్..దోచేసిన నల్లడబ్బుతో చేస్తావా..ఏంటీ అని ప్రశ్నించారు. ఇప్పుడు నువ్వు సేద్యంలో దిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూడుస్తారని ప్రశ్నించారు. 2004 నుంచి 2009 వరకు అప్పటి సీఎం కుమారుడిని ముందు పెట్టి ఏ2గా సకల పాపాలు చేశావని విమర

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT , AT MALKAJGIRI

OS.NO. 15 OF 2025

Between
Prakash Arke & Ors
... Plaintiff
AND
The Commissioner GHMC & others
...Defendants

To
All Concerned

This is to bring to the notice of the general public that the Plaintiffs Mr. Prakash Arke & Others have filed a suit being O.S No. 15 of 2025 on the file of the Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District , at Malkajgiri seeking declaration as legal heirs of Late Dr. Medha Arke in respect of Suit Schedule Properties. If any member of the general public has any objection with respect to the grant of such declaration, they are required to appear in person or through a duly appointed advocate before the Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District, at Malkajgiri on 24-02-2025 at 10:30 AM, and place their objections, if any. In absence thereof, the Hon'ble court shall proceed to decide the matter based on the material available on record.

//ISSUED UNDER ORDER OF THE COURT//

S/d
AMIT GANU
Advocate
M/s Ganu & Co, Advocates,
#201-202,3-5-874/A
Vipanchi Estate, Hyderguda
Hyderabad 500029

బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

- అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి 24(నినాదం,న్యూస్): బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజెర్ల మండలం తనికెళ్ళ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ ను కలిసి, ముచ్చటించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ చూడాలని ఆశించిన విద్యార్థినుల కోరిక మేరకు కలెక్టర్ తన చాంబర్ ను చూపించారు. చాంబర్ లో కలెక్టర్లుగా పనిచేసిన వారి జాబితా చూపించి, ఖమ్మం జిల్లాలో అనేక మంది గొప్ప అధికారులు కలెక్టర్లుగా పని చేశారని, ఆర్బిఐ గవర్నర్ గా పని చేసిన సుబ్బారావు సైతం గతంలో జిల్లాలో సేవలు అందించారని తెలిపారు. కలెక్టరేట్ లో సుమారు 62 శాఖలు విధులు నిర్వహిస్తున్నాయని, అధికారులు తమ తమ శాఖల కార్యకలాపాలు చేపట్టడంతో జిల్లాలో అధికార యంత్రాంగం సజావుగా నడుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టరేట్ లో శాఖలు, కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి, బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

బషీర్‌బాగ్ బ్రాంచ్
డోర్ నెం. 3-5-823, హైదరాబాద్ బిజినెస్ సెంటర్, ఓల్డ్ ఎంఎల్ఎ క్వార్టర్స్ రోడ్డు, బషీర్ బాగ్, హైదరాబాద్- 500029.

సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును "ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా" ప్రాతిపదికన వేలము చేయబడును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం.	మొత్తం బకాయి	వాహనము వివరణ	రిజర్వు ధర	బయానా
1.	తుమ్మల శివ ప్రసాద్, చిరునామా: ఇంటి నెం. 41/సి, 7-1-277/374, ఎస్ ఆర్ నగర్, బి కె గూడ పార్క్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500038.	మొత్తం బకాయిలు: రూ. 7,22,323.71 + వర్తించని వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా)	Vehicle: Mahindra Scorpio Reg. No. TS09FA0388 Chassis No. MA1TA2SJXH2J34812 Engine No. SJH4J13911 Model: mahender Scorpio S10 2.2 MHAWK2WD MT 7STR BSVI Colour: White MFG Month/Year:2017	రూ. 5,20,000/- (రూపాయలు ఐదు లక్షలు ఇరవై వేలు మాత్రమే)	రూ. 52,000/- (రూపాయలు యాభై రెండు వేలు మాత్రమే)
				కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే)	

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 7570001518219, IFSC కోడ్ BARB0VJBASH (FIFTH CHARACTER IS ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, బషీర్‌బాగ్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 28.02.2025, శుక్రవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 27.02.2025, గురువారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 26.02.2025 బుధవారము, ఉ. 10.00 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా(బ్రైట్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, 2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్-500028 పార్కింగ్ యార్డు వద్ద తనిఖీ చేసుకొనవచ్చును). ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316536 వారిని సంప్రదించవలెను.

ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించుటకు/వాయిదావేయుటకు /రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 23.01.2025, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

అర్హులందరికీ పథకాలు అందేలా కృషి చేస్తా

31వ డివిజన్ ఇంచార్జి కార్పొరేటర్ మునావర్ ఆలీ

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్) : అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని 31వ డివిజన్ ఇంచార్జి కార్పొరేటర్ మునావర్ ఆలీ అన్నారు. శుక్రవారం నగరంలోని 31వ డివిజన్ లో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మునావర్ ఆలీ మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. అఫ్సర్ ఖాన్, రఫీక్ ఖాన్, ఎస్.డి.వాసన్, ఎస్.కె. మహమూద్, షేక్ షంషో, ఎం.డి.జావిద్, వాసిమ్ తలేస్, అవైస్ పాన్, ఎం.డి.యాకూబ్ ఆలీ, నవీద్, ఎం.డి.అహ్మద్, సోహెల్ చావోస్, ఎం.డి.ఇమ్రాన్, షీర్ ఖాన్ తదితరులున్నారు.

పోలీసుల చర్యలు భేష్

మంగపేట, జనవరి 24 (నినాదం) ఈ నెల 21 నుండి 24 వరకు మండలంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభల సందర్భంగా మంగపేట ఎస్సై ఎస్సై టీ.వీ.ఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసులు తీసుకున్న చర్యలు ఫలించాయి. నాలుగు రోజులపాటు మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలకు హాజరైన అధికారులను గ్రామ ప్రజలను సమన్వయ పరుస్తూ సభలలో అల్లర్లు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. దీంతో ప్రజా పాలన గ్రామ సభల సందర్భంగా అవాంచనీయ సంఘటలు జరగలేదు.

అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

- 249 కోట్లతో వరద డ్రైయిన్ పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి కావాలి
- 8 కోట్లతో స్లాటర్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపుతాం
- ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, జనవరి24(నినాదం న్యూస్): ఖమ్మం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, 3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని,ఇది వైద్య కళాశాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో అక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం, ఇంటి నిర్మాణం చేసిఅందించాలనిఅన్నారు.నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రైయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని, వేసవికాలంలోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌళిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఉన్న మున్సిపల్ పార్కులను శుభ్రం చేస్తూ, సాయంత్రం ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలను మంజూరు చేస్తున్నామని, ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని అన్నారు.

అర్బన్ పార్కు రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..
వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో 5 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు 30 కోట్లతో చేపట్టామని, వీటికి త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. మనం చేపట్టే పనులు సకాలంలో పూర్తి కావడంతో పాటు నాణ్యతతో ఉండాలని, 10 కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. రాబోయే 6 నెలల్లో ఖమ్మం పట్టణం రూపు రేఖలు మారిపోయాయనే మంచి పేరు రావాలని, ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు చేసే పనులకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని రైతులకు ఖమ్మం నగరంలో అవసరమైన వసతులు కల్పించాలని, రైతుబజార్ లో సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు తాజా కూరగాయలు, పండించిన రైతులకు లాభం జరిగేలా చూడాలని, రైతులు ఆయిల్ పామ్ వేయాలని, మండలంలోని 30 చెరువులు ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, మంత్రి సూచనల ప్రకారం కార్పోరేషన్ లో విలీన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. నూతన పథకాల అమలుపై ఈ డివిజన్ లో వార్డు సభ ప్రశాంతంగా జరిగిందని, నూతనంగా వచ్చిన 500 దరఖాస్తులను పరిశీలించి అర్హులైన జాబితాను తయారు చేస్తామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలింపు వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామని, పారిశుద్ధ్య ఇన్స్ పెక్టర్ పని తీరును సైతం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. నగర పురపాలక సంస్థ పని తీరు పై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు నగరంలో ఒక వేయి ప్రదేశాలలో క్యూఆర్ కోడ్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫోన్ నెంబర్ 8333 833 696 ఏర్పాటు చేశామని, వీటికి వచ్చే ఫిర్యాదులను 24 గంటలలో పరిష్కరిస్తామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరం సరిహద్దుల్లో 7 బౌండరీలను గుర్తించి అక్కడ స్వాగత బోర్డులతో పాటు సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 25న శనివారం రోజున ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అవసరమైన వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏ ఏం సి చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ BAJAJ FINSERV

నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ పూణె- అహ్మద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014
బ్రాంచ్ అడ్రస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 1 5 130 ఫార్చున్ మాల్ కమాన్ రోడ్, భరత్ టాకీస్‌దగ్గర, బోయవాడ, కరీంనగర్, తెలంగాణ-505001

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 (1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకంచారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.

సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకంచారు **లాంఛనముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

క్ర. సం.	రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) /హామీదారు(ల) పేరు	ఆస్తి వివరణ ఆస్తి షెడ్యూల్	సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసులోని మొత్తము మరియు స్వాధీనత తేది
1.	LAN: P565PBL6288275 వేదాంత్ బ్రేడర్స్ దాని ప్రొప్రైటర్ నెల్లి కృష్ణ, నివాసం: 4-179 పెద్దపాపయ్యపల్లి, హుజురాబాద్, కరీంనగర్, తెలంగాణ-505498 మరియు నివాసం: 6-88/31/6, మెయిన్ రోడ్, జాగిర్‌పల్లి, సైదాపూర్, కరీంనగర్, తెలంగాణ-505472 వారి ద్వారా. 2. నెల్లి కృష్ణ తండ్రి సమ్మయ్య నెల్లి 3. జెట్టి అపర్ణ తండ్రి జెట్టి ఓదెలు నివాసం: 6-88/31/1, జాగిర్‌పల్లి గ్రామం, సైదాపూర్ మండలం, కరీంనగర్- 505472.	కరీంనగర్ జిల్లా-505472, సైదాపూర్ గ్రామం & మండలం, జాగీర్‌పల్లి హెచ్/ఓ వద్ద గల కామన్ ఏరియాలలో దామాషా వాటాతో (విస్తీర్ణము 209.54 చ.గ.లు) గల ఇ.నెం. 6-88/31/6 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తొంట చేణు ఇల్లు, పడమర: ఈర్ల కనకయ్య ఇల్లు, ఉత్తరం: 18' వెడల్పు జి.పి. రోడ్డు, దక్షిణం: ఈర్ల పోచయ్య ఇల్లు.	06.09.2024 రూ. 26,68,000/- స్వాధీనతా తేది: 20.01.2025

తేది: 25.01.2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362 266
కార్పొరేట్ కార్యాలయం : 12వ అంతస్తు, ఆర్ బిక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్) ముంబాయి- 400063, మహారాష్ట్ర

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ABFL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టములో సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు మరియు చిరునామా దిగువ తెలుపబడినవి)ను కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనప్రాయముగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ABFL)** వారికి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం	స్థిరాస్తి (తనఖాపెట్టిన ఆస్తులు) వివరణ	స్వాధీనతా తేది
1.	1. శ్రీ బుచ్చి యాదవ్ పాశం (తండ్రి శ్రీ ఆశన్న యాదవ్ పాశం) 2. మెస్సర్స్ పాశం బుచ్చి యాదవ్ డైరీ ఫామ్ & వాటర్ ప్లాంట్, ప్రొప్రైటర్ శ్రీ బుచ్చి యాదవ్ పాశం ద్వారా 3. శ్రీమతి శశిరేఖ పాశం (భర్త బుచ్చి యాదవ్ పాశం) LAN : ABFLHYDDSB0000105882	డి.ఎన్. తేది : 12.11.2024 07.11.2024 నాటికి రూ. 32,30,088.26	(షెడ్యూల్ ఆస్తి 1): ఎస్ఆర్‌టి నారపల్లి పరిధిలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద చెంగిచర్ల వద్ద గల 164 చ.గ.లు లేదా 137.1 చ.మీ.ల విస్తీర్ణము (170 చ.అ.ల ప్లింత్ ఏరియాతో) సర్వే నెం. 78లో ప్లాట్ నెం. 216పై ఇ.నెం. 3-110/216 గల గృహము యావత్తు. సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 215, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **పడమర:** 25' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 217. (షెడ్యూల్ ఆస్తి 2): ఎస్ఆర్‌టి నారపల్లి పరిధిలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద చెంగిచర్ల వద్ద గల 150 చ.గ.లు లేదా 125.4 చ.మీ.ల విస్తీర్ణము, సర్వే నెం. 78లో గల ఓపెన్ ప్లాట్ నెం. 217 యావత్తు. సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 214, **దక్షిణం:** ప్లాట్ నెం. 216, **పడమర:** 25' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 218.	23.01.2025 (లాంఛన ప్రాయంగా స్వాధీనత)

ప్రదేశం : మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ
తేది : 25.01.2025
సం/- అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

సీబీఫ్ సేవలు అమూల్యం

డి.డి కస్తాల సత్యనారాయణ

ఖమ్మం జనవరి 24 (నినాదం,న్యూస్): నిరుపేద బడుగు బలహీన వర్గాల జీవన పోష కోసం చేగువేరా భూపతి ఫౌండేషన్ సంస్థ నిస్వార్థంగా పనిచేస్తుందని వారి సేవలు అమూల్యమని ఖమ్మం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ గారు అన్నారు స్థానిక రాపర్తి నగర్ లోని శుక్రవారం నాడు ఆయన చేగువీర ఫౌండేషన్ సిబిఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి చేగువీర భూపతి ఫౌండేషన్ చేసిన సేవలను కొనియాడినారు ఇప్పటి వరకు ఈ సంస్థ 650 కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని వారి ఆకలి మంటలను తీర్చడం అమోఘమని మునుముందు ఈ సంస్థ మహా వృ

నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి !

ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి. పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇప్పటికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్–మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందించింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోట్గి చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం. ఇది కార్మికుల రక్త మాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారిపోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

కెన్నడీ హత్యలో నిజాలు బయటకు వచ్చేనా?

దర్యాప్తు చేసిన కనుగొనాలనే తపాత్రయంలో ట్రంప్ అధ్యక్షుడి ఆదేశాలతో కదలనున్న ఫైలు

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో జోరు పెంచారు. నిత్యం పదుల సంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వుల పై సంతకాలు చేస్తున్న ఆయన.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ , మాజీ సెనెటర్ రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించిన దస్త్రాలను బహిర్గతం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.జాన్ ఎఫ్.కెన్నడీ హత్యకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎలా బహిర్గతం చేస్తారన్న దానిపై 15 రోజుల్లోపు ప్రణాళిక సమర్పించాలని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌ను ట్రంప్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇక, రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యల దస్త్రాల విడుదలపై 45 రోజుల్లోగా ప్లాన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన తర్వాత ఓవల్ ఆఫీసు నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. 'ఇవి చాలా పెద్ద విషయాలు. ఇందులో నిజానిజాల కోసం కొన్ని దశాబ్దాలుగా చాలా మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. హత్యల వెనుక ఏం జరిగిందో తెలుసుకునే హక్కు బాధిత కుటుంబాలు, అమెరికా ప్రజలకు ఉంది. అన్ని విషయాలు బయటకొస్తాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా' అని అధ్యక్షుడు వెల్లడిరచారు. జాన్ ఎఫ్. కెన్నడీ హత్యపై ట్రంప్ గతంలోనూ పలుమార్లు మాట్లాడారు. ఆయన మరణించి 60 ఏళ్లు అవుతోందని, ఇప్పటికీ ఆ హత్య రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. తాను తిరిగి వైట్‌హౌస్‌కు వస్తే.. ఆ పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తానని ఎన్నికల ప్రచారం సమయంలో హామీ ఇచ్చారు.

1961లో అమెరికాకు 35వ అధ్యక్షుడిగా జాన్ ఎఫ్.కెన్నడీ బాధ్యతలు చేపట్టారు. 43 ఏళ్లకే ఆ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా అరుదైన ఘనత సాధించారు. 1963 నవంబరు 22న టెక్సాస్ పర్యటనకు వెళ్లగా ఆయనపై దాడి జరిగింది. కాన్వాయ్‌లో ప్రయాణిస్తుండగా.. దుండగుడు వెనుక నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య కేసులో తొలుత లీ హార్వే అనే వ్యక్తిని అరెస్టు చేయగా.. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో అతడు కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్‌తో మరణించాడు. నాటి నుంచి కెన్నడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.అమెరికా అటార్నీ జనరల్, సెనెటర్‌గా పనిచేసిన రాబర్ట్ ఎఫ్. కెన్నడీ 1968లో హత్యకు గురయ్యారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీలు జరుగుతున్న సమయంలో ఇది చోటుచేసుకుంది. లాస్ ఎంజెలెస్‌లోని అంబాసిడర్ హోటల్‌లో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించి బయటకు వస్తుండగా.. రాబర్ట్‌పై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. నిందితుడిని పాలస్తీనాకు చెందిన సిర్హాన్‌గా గుర్తించారు. హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ కూడా 1968లోనే ఓ ర్యాలీలో మాట్లాడుతూ హత్యకు గురయ్యారు.

దేశ వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే ఆపరేషన్ కగార్

దేశ ఆదివాసీలపై క్రూరంగా మారణకాండ

మారణ కారణను అడ్డుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు కదలాలి

అన్ని ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జించే న్యాయ విచారణ జరిపించాలి

హైదరాబాదులో హక్కుల సంఘాల డిమాండ్

నినాదం ప్రతినిధి, హైదరాబాద్:

చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఉన్న కోట్లాది విలువైన వనరులను బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్లకు దోచిపెట్టడం. కోసం భారత ప్రభుత్వం దేశ మూలావాసులైన ఆదివాసీలపై అతి క్రూరంగా మారణ కాండను కొనసాగిస్తూనే అదే విధంగా వారికి మద్దతుగా ఉద్యమిస్తున్న ఉద్యమకారులు కూడా అత్యంత కిరాతకంగా హత్య చేస్తూ దానికి ఆపరేషన్ కగార్ అనే పేరుతో లక్షలాది బలగాలతో మధ్య భారతాన్ని సరిహద్దు ప్రాంతంగా మారుస్తూ యుద్ధ స్థితిని కొనసాగిస్తుంది. ఇది గాజా, ఉ క్రేయిన్ల స్థితిని దాటిపోయింది.

మన పక్కన ఉన్న చత్తీస్ ఘడ్ లో ఆదివాసీల జీవితంపై భారత సైన్యం తీవ్రంగా దాడి చేస్తున్న విధానాన్ని మానవత్వం గల మనుషులుగా ప్రజాస్వామ్యవాదులుగా అన్ని రాజకీయ పార్టీలు బిజెపి ప్రభుత్వం చేస్తున్న హత్యాకాండను నిలదీయడానికి ముందుకు రావాల్సిందిగా, తెలుగు రాష్ట్రాల్లోని హక్కుల సంఘాలు పత్రికా ముఖంగా ప్రజలందరికి పిలుపునిచ్చింది. తెలంగాణ ఉద్యమంలో ఏవిధంగానైతే సంబంధ వర్గాలు కదిలి తెలంగాణను సాకారం చేసుకోగలిగామో, అదే విధంగా ఆదివాసీల హననాన్ని నిలువరించడానికి ఉద్యమాన్ని బతికించుకోవడానికి మన వంతు బాధ్యతగా ముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చారు .ఏడాది కాలంగా మధ్యభారత, గోదావరి తీర అరణ్యాలలో సాగుతున్న కగార్ మారణ కాండల్లో ఇప్పటికే మరణించినవారిని వ్యక్తులుగా చెప్పడం కష్టమై 300 సంఖ్యతో ఇప్పటికే ఎన్ కౌంటర్ పేరుతో హత్య గానించబడ్డారు. 1 జనవరి 2024 6 నెలల పాప నుంగ్లీ సోడితో ప్రారంభమైన కగార్ ఎన్ కౌంటర్ హత్యాకాండ గత ఏడాదితో 300 వరకు వస్తే, ఈ ఏడాది ప్రారంభంలో నెల పూర్తి కాకుండానే 50 సంఖ్యను దాటేసింది.

ఆపరేషన్ కగార్ అణచివేత చత్తీస్ఘడ్ అబూజ్మడ్ ప్రాంతంలో అందులో నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాలోని మొత్తం 4 వేల కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇది కొనసాగుతుంది. ఇందులో 237 గ్రామాల్లో గోండు, మోరియా, అబూజ్ మరియు హల్వా తెగకు చెందిన 35 వేల మంది ఆదివాసీలు జీవిస్తున్నారు. ఇక్కడ ఇనుప ఖనిజం, గ్రాఫైట్, సున్నపురాయి, యురేనియంతో పాటు 28 రకాల 70 కోట్ల టన్నుల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని నిపుణులు

చెబుతున్నారు. ఈ ఖనిజ వనరులను కార్పొరేట్లకు అప్పజెప్పడానికే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 104 ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈ ఎం.ఒ.యు.ల ఒప్పందాలు 2005 నుంచి కొనసాగుతున్నాయి. కానీ ఇక్కడున్న ఆదివాసీలు జల్, జంగిల్, జమీన్పై ఆదివాసీలకే హక్కు ఉందని పోరాటం ద్వారా చేస్తున్నారు. రాజ్యాంగం, చట్టాలు కూడా వారికి అనుకూలంగానే ఉన్నాయి. 1996లో వచ్చినటువంటి పేసా చట్టం గ్రామ సభల తీర్మానమే అంతిమంగా చెబుతూ అడవిపై ఆదివాసీలదే హక్కు ఉందని బలంగా ప్రకటిస్తున్నది. కార్పొరేట్ల అభివృద్ధి కోసం దేశ మూలవాసులైన ఆదివాసీలను అదే విధంగా ప్రజాస్వామ్య విఫలతలోంచే తప్పని సరై సాయుధ పోరాటం చేస్తున్న విప్లవకారులను పూర్తిగా అంతమొందించైనా సరే కార్పోరేట్లకు ఖనిజ సంపదను అప్పగించాలని ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో 650 పోలీసు క్యాంపులను 7 లక్షల పోలీసు బలగాలను 100లాది డ్రోన్లను పదుల సంఖ్యలో హెలికాప్టర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపయోగిస్తూ ఆదివాసీల హననానికి మావోయిస్టుల నిర్మూలనకు యుద్ధం కొనసాగిస్తున్నాయి. ఇది ప్రజాస్వామిక దేశంలో ప్రజలు ఉద్యమకారులు ఏ విధంగానైనా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే హక్కు అవకాశం ఉంది. ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించడం కన్నా ఉద్యమాల అణచివేతనే పరిష్కారంగా భావిస్తూ ఇప్పటికి 50 ఏళ్ళుగా ఇప్పటికీ అణచివేతనే కొనసాగిస్తూ ఉద్యమ చరిత్రలోనే ఇప్పటికే 20 వేలకు పైగా ఎన్ కౌంటర్ హత్యలను కొనసాగించాయి. కాని గతంలో ప్రభుత్వాలెప్పుడు కూడా అంతమొందిస్తాం హత్యలు చేస్తామని తేదీలు నిర్ణయించి బలగాలను దించి దాడి చేయడమనేది రాజ్యాంగ ప్రభుత్వాలుగా భావించలేము.

ఇలా చత్తీస్ ఘడ్ ప్రాంతంలోనే కాక తెలంగాణ ప్రాంతంలో కూడా కగార్ హత్యాకాండ ఎన్ కౌంటర్ రూపంలో కొనసాగుతుంది. 50 ఏళ్ళుగా ఎన్ కౌంటర్ హత్యలు ప్రభుత్వ హత్యలుగానే హక్కుల సంఘాలు ప్రకటిస్తున్నాయి.. ఆ విధంగానే నిజనిర్ధారణ నివేదికలు కూడా ప్రజలకు అందిస్తున్నాయి. కానీ ఆపరేషన్ కగార్ హక్కుల సంఘాలను కగార్ హత్యాకాండలపై నిజ నిర్ధారణలు చేసే అవకాశం కల్పించకుండా పూర్తి నిర్బంధాన్ని అములు చేస్తూ ఏకపక్షంగా ఎనౌకౌంట్ల పేరుతో హత్యలను కొనసాగిస్తున్నారు. నిజమైన ఎన్కౌంటర్లయితే నిజనిర్ధారణలు చేయడానికి ఎందుకు ప్రభుత్వాలు భయపడుతున్నాయి. దీంతోనే మనకర్థమవుతుంది ఆదివాసీలను ఉద్యమకారులను పట్టుకొని చిత్రహింసలకు గురి చేసి ఎన్కౌంటర్లుగా ప్రకటిస్తున్నారు. అందు వలనే ఈ జరిగిన 300పైగా ఎన్కౌంటర్ హత్యలన్నింటిని కూడా ప్రభుత్వ హత్యలుగానే మనందరం పరిగణించాలని ఆపరేషన్ కగార్ను నిలిపివేయడానికి దాని పేరుతో జరుగుతున్న హత్యాకాండలను నిలువరించడానికి మన వంతుగా బాధ్యత పడదామని దీనికి ప్రజలు ప్రజాసంఘాలు ప్రజాస్వామిక వాదులు కలిసి రావాలని హక్కుల సంఘాలుగా పిలుపునిస్తున్నాం.

ఆపరేషన్ కగారు వెంటనే ఆపివేయాలి

దేశ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడం కోసం ఎంఒయులను కుదుర్చుకొని కొనసాగిస్తున్న హత్యాకాండలను వెంటనే నిలిపివేయాలి. ఎంఒయులను రద్దు చేయాలి.

ఏడాది కాలంగా జరిగిన, జరుగుతున్న అన్ని ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి.

ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్

మహాకుంభమేళాపై విదేశీయుల ఆసక్తి

భారీగా తరలి రావడంతో పెరిగిన ఆదాయం

ప్రయాగ్‌రాజ్ :

144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి..ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహ కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు తరలి వస్తున్న పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ప్రముఖ వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అట్లీస్ నివేదికల ప్రకారం.. దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడిరచింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో జా, జఐ వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్థవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి

ఆచారాలలో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.

టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ప్రతిచోటా అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరపున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు. టీడీఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది.

రథసప్తమికి తిరుమలలో భారీగా ఏర్పాట్లు

- ఉదయం సూర్యప్రభ సాయంత్రం చంద్రప్రభ వాహనం
- అధికారులతో కలసి పరిశీలించిన ఇవో
- వివిపి బ్రేక్ దర్శనలకు అనుమతి ఉండదని వెల్లడి

తిరుమల,జనవరి24(నినాదం న్యూస్): ఫిబ్రవరి 4వ తేదీన తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. రథసప్తమి రోజున ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప స్వామి వారు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్ల పరిశీలించారు. రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసినట్లు ఈవో పేర్కొన్నారు. అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ ఉండవని, ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశామని వివరించారు. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని కోరారు. ఈ సమీక్షలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.తిరుమలలో మినీ బ్రహ్మోత్సవాల తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. రథసప్తమి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అదనపు ఈవో, వివిధ విభాగాల అధికారులతో ఈవో సమీక్షించారు. భక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించే, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం.. అదనపు ఈవో వెంకయ్యచౌదరి, అధికారులతో కలిసి తిరుమల మాడవీధుల్లో ఏర్పాట్లను ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. 'శ్రీవారి ఉత్సవాల్లో రథసప్తమి అత్యంత ముఖ్యమైనది. ఏటా శుక్లపక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకకు సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. వేడుకల్లో భాగంగా స్వామివారు సప్త వాహనాలపై భక్తులకు దర్శనమిస్తారు. ఫిబ్రవరి 4న ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో రథసప్తమి వేడుకలు ప్రారంభమవుతాయి. అదే రోజు రాత్రి చంద్రప్రభ వాహనసేవతో శ్రీమలయప్పస్వామివారి వాహన సేవలు ముగుస్తాయి' అని ఈవో తెలిపారు.

మాపై కక్షతో
అమరావతిని అడ్డుకున్నారు

- అడ్డంకులను అధిగమించి మూడేళ్లలో పూర్తి చేస్తాం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

అమరావతి, జనవరి 24 (నినాదం న్యూస్): మాపై కక్షతో గత జగన్ ప్రభుత్వం అమరావతి నిర్మాణాలను ఆపేసిందని మంత్రి నారాయణ అన్నారు. అయితే అడ్డంకులను అధిగమించి మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యాధునిక నగరంగా అమరావతిని రూపొందిస్తామని అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి.. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు.ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రాజధానిని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి.. మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్ర స్థాయి అధికారులందూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశాం. విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అండర్ గ్రౌండ్‌లో ఉండేలా డిజైన్ రూపొందించాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులు

- ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తి
- పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి,జనవరి24(నినాదం న్యూస్): ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ ప్రకటించారు. రాజధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. టవర్లు, హైకోర్టు రాష్ట్ర ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ వద్ద జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలలోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమైందన్నారు. 2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5 లో ఒకటి గా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపా÷-టం÷-మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. తమపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతోపాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని డిజైన్ చేశామన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్ లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్ళలో పెట్టేసిందని ఆరోపించారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్ లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తాన్ని అడవిగా మార్చేసిందని విమర్శించారు. న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభం ఆలస్యం అయిందని, ఇప్పటి వరకూ మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలాఖరు లోగా అన్నీ పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. సి ఆర్ డి ఎ, ఇతర శాఖల అధికారులు పాల్గన్నారు.

వైకాపాలో విజయసాయి రాజకీయ కలకలం

అమరావతి,జనవరి 24(నినాదం న్యూస్): రాజకీయాల నుంచి తప్పుకొంటున్నట్టు వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యత్వానికి ఈనెల 25న రాజీనామా చేస్తున్నట్టు ట్వీట్ చేశారు.విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీకాలం 2028 జూన్ వరకు ఉంది. మరో మూడేళ్లు పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా ప్రకటన చేయడం వైకాపాలో కలకలం రేపింది.'ఏ రాజకీయ పార్టీలో చేరను. వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చేయలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతికి సదా కృతజ్ఞుడిని. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. 'పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఎ÷-లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిదేళ్ల పాటు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ప్రత్యేక ధన్యవాదాలు. తెదేపాతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలు, మిత్రులు, సహచరులు, పార్టీ కార్యకర్తలకు.. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు' విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగే

- అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ,జనవరి24(నినాదం న్యూస్): కూటమి ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 51 లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర గృహ నిర్మాణం; సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.. నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల శివారు లక్ష్మీపురంలో హౌసింగ్ కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ రాత్రనక పగలనకా కష్టపడుతు న్నారని పేర్కొన్నారు. ప్లలెల్లో రహదారులు, డ్రైనేజీ తదితర వ్యవస్థలను ఆధునికీకరించడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఒక పద్ధతి ప్రకారం, సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై నమ్మకంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గూగుల్, టీసీఎస్, రిలయెన్స్ వంటి పెద్ద సంస్థలతో చేసిన చర్చలు ఫలిస్తున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు.

దేవాదాయశాఖ కమిషనర్ నియామకంపై పిటిషన్

అమరావతి,జనవరి24(నినాదం న్యూస్): ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్‌గా కె.రామచంద్ర మోహన్ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు పట్ల న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రామచంద్రమోహన్ పోస్టింగ్‌తో ఎవరికైనా అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయించాల్సింది వాళ్లు కదా? థర్డ్ పార్టీ ఎలా పిటిషన్ దాఖలు చేస్తుందని ప్రశ్నించారు. పిటిషన్‌పై ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయమూర్తి.. సర్వీస్ మ్యాటర్స్ పరిశీలించే బెంచ్‌కి ఈ పిటిషన్‌ను పంపాలని సూచించారు. హైకోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో దేవాదాయశాఖ ప్రస్తుత కమిషనర్ సత్యనారాయణ రిలీవ్ అయ్యే అవకాశముంది. నాలుగు రోజుల కిందట జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో దేవాదాయశాఖ కమిషనర్, ఆ శాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సత్యనారాయణను బీసీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో దేవాదాయ శాఖ కమిషనర్‌గా రామచంద్ర మోహన్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన్ను ఎలాగైనా దేవాదాయ కమిషనర్ పదవి చేపట్టనివ్వకుండా కొందరు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు అర్హత లేదంటూ హైకోర్టులో గురువారం ఒకరు పిటిషన్ వేశారు. గతంలో సింహాచలం భూముల కేసులో ఆయన్ను ప్రభుత్వానికి సరెండర్ చేశారని, సస్పెండ్ కూడా అయ్యారని, విజిలెన్స్ విచారణ జరుగుతోందని, అప్పట్లో కోర్టును తప్పుదోవ పట్టించి మళ్లీ ఉద్యోగంలో చేరారని అందులో ప్రస్తావించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది.

ఎపిలో క్లీన్ ఎనర్జీదే ఇక కీలక పాత్ర

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

విజయవాడ,జనవరి 24(నినాదం న్యూస్): రాబోయే ఐదేళ్ల కాలంలో ఏపీ మొత్తం క్లీన్ ఎనర్జీనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విజయవాడ సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాంక్లేవ్ - 2025లో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతీ ఇంట్లో ఒక వ్యక్తి ఉద్యోగస్తుడై ఉండాలని నాడు చంద్రబాబు నాయుడు సంకల్పించారని అన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి చేసిన ఐటీ రంగంతో తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రీన్ ఎనర్జీతో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుందని తెలిపారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు.

తిరుమలలో దాతల గృహాలకు వ్యక్తిగత పేర్లు మార్పు

తిరుమల,జనవరి 24(నినాదం న్యూస్): తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన అతిథి గృహాలకు గతంలో ఆయా సంస్థలు, వ్యక్తుల పేర్లు ఉండగా వాటిని మార్చాలని తితిదే ధర్మకర్తల మండలి నిర్ణయించింది. మొదటగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తితిదే బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల విరాళంతో నిర్మించిన లక్ష్మీ వీపీఆర్ భవనం పేరును లక్ష్మీ భవన్‌గా మార్చారు. ఇదే తరహాలో తిరుమల వ్యాప్తంగా దాతల సహకారంతో నిర్మించిన 45 అతిథి గృహాలకు వ్యక్తిగత పేర్ల స్థానంలో ఆధ్యాత్మిక, ధార్మిక పేర్లను పెట్టనున్నారు. ఇప్పటికే పలువురు దాతలు అంగీకారం తెలిపారు.

రాజమండ్రి విమానాశ్రయంలో ప్రమాదం

రాజమండ్రి,జనవరి 24(నినాదం న్యూస్): రాజమండ్రి విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో ప్రమాదం చోటు చేసుకుంది. క్రెయిన్ వైర్ తెగి టర్మినల్ భాగం కిందపడింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులకే నూతన టెర్మినల్ భవన నిర్మాణం వద్ద ఈ ప్రమాదం జరిగింది. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కొంత మంది కార్మికులు స్టీల్ స్ట్రెక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక స్టీల్ స్ట్రక్చర్ కిందకు కూలిపోయింది. దీనిపై ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ భవనానికి సంబంధించిన స్టీల్ స్ట్రక్చర్ కొంతభాగం నేలకొరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని.. ఇది పెద్ద ప్రమాదమేమీ కాదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ వెల్లడించారు.

ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

- నేరుగా అర్ధరాత్రి ఢిల్లీకి చేరిక
- కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ
- సాయంత్రం విజయవాడకు చేరుకున్న సిఎం



న్యూఢిల్లీ,జనవరి 24(నినాదం న్యూస్): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా దిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నార్త్‌బ్లాక్‌లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. సుమారు 45 నిమిషాలపాటు కొనసాగిన ఈ భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు. ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బ్జడెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆమె ముందుంచారు. వైజాగ్ స్టీల్ఎ÷-లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం ద్వారా భారీగా పెట్టుబడుల ఆకర్షణ కోసం నెట్‌వర్క్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగిసింది. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వివిధ రంగాలకు చెందిన సుమారు 15 అత్యున్నత వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా గడిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అందుకు అనువైన పరిస్థితులను వివరించారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత దిల్లీకి చేరుకున్నారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందు వరకు సీఎం వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం చర్చలు జరిపారు. ప్రఖ్యాత పర్యావరణవేత్త, చెహోల్డింగ్స్ వైస్ ఛైర్మన్ ఆంద్రీ హాఫ్‌మన్‌తో సమావేశమయ్యారు. యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్‌తోనూ భేటీ అయ్యారు. దావోస్‌లో 4 రోజులపాటు వివిధ రంగాలకు చెందిన వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం తీసుకొచ్చిన పాలసీల గురించి చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలు.. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాల గురించి వివరించారు. ఇక్కడి అనుకూల పరిస్థితులను స్వయంగా వచ్చి పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆహ్వానించారు. ఢిల్లీలో ఆయనకు మాజీ ఎంపి కంభంపాటి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. మంత్రి కందుల దర్గేశం ఘనంగా స్వాగతం పలికారు.

సూర్యఘర్ ద్వారా
ఇంటింటికీ ఆదాయం

విజయవాడ,జనవరి 24(నినాదం న్యూస్): రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు తగ్గుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ పాల్గొని మాట్లాడారు. అన్ని స్థాయిల్లో వ్యవస్థలో పద్ధతి ప్రకారం అన్ని పదవుల నిర్ణయం జరుగుతుందని చెప్పారు. అధికారంలో భాగస్వామ్యం ఉంది కనుక ప్రజల సమస్యలు తీర్చడంలో ముందున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. సూర్యఘర్ ద్వారా ప్రతీ ఇంటికి ఆదాయ వనరుగా మార్చే పనులు చేస్తున్నామని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. పిపిపి మోడ్‌లో మెడికల్ కాలేజీలు తేవాల్సిన పరిస్థితికి గత వైసీపీ ప్రభుత్వమే కారణమన్నారు. నిధులు సరిగా ఇవ్వకుండా కాలేజీల నిర్మాణం జరగకపోవడానికి గత ప్రభుత్వం కారణమని ఆరోపించారు. సిద్దార్థ మెడికల్ కాలేజీలో విద్యార్థినులకు హాస్టల్ లేదన్నారు. ఖ4 మోడల్‌లో మెడికల్ కాలేజీలు వచ్చిన దానికి తగిన ఫ్రీ సీట్లు ఉంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

భద్రత విషయంలో రాజీ పడవద్దు..

ట్రాఫిక్ రూల్స్ పాటించండి క్షేమంగా గమ్యం చేరండి: డిఎస్‌పి

మణుగూరు జనవరి 24(నినాదం న్యూస్) : ప్రతి వాహనదారుడు భద్రత విషయంలో రాజీ పడవద్దు అని తద్వారా ట్రాఫిక్‌రూల్స్‌ను పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరండి అని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మణుగూరు డివిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాలు ముగింపు సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు.సమావేశంలో మణు గూరులో అన్ని జూనియర్ కాలేజీలు విద్యార్థులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశిస్తూ డిఎస్పి మాట్లాడారు. ప్రతిరోజు రోడ్డు ప్రమా దంలో ప్రభుత్వ ప్రాథమిక లెక్కల ప్రకారం వందల సంఖ్యలో యువకులు మృతి చెందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో కేవలము యువకులు ఉండటం చాలా బాధాకరమని ఆయన స్పష్టం చేశారు. కాలేజీలో చదువుతున్న యువకులు తల్లిదండ్రుల దగ్గర వాహనాలను తీసుకొని రోడ్డుమీద విచ్చల విడిగా డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన అన్నారు. వాహనాలు నడిపే ముందు తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల పట్ల అనేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. వాహనాలు నడిపే ప్రతి యువకుడు దగ్గర లైసెన్సు కలిగి ఉండా లని దానితోపాటు హెల్మెట్ కూడా ధరించి ఉండాలని ఆయన పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వాళ్లు ఏడాది కాలంలో వేల మంది రోడ్డు ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. కార్ల మీద ప్రయాణించే వ్యక్తులు సీట్ బెల్ట్ ను ధరించకపోవడంతో ప్రమాదం నుంచి తమ ప్రాణాలు కాపాడుకోలేకపోతున్నారని ఆయన అన్నారు. వాహనాలు నడిపే ప్రతి యువకుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ ఇచ్చే ముందు రోడ్డు అథారిటీ అధికారులు వాహనాల నడుపుటలో శిక్షణ పొందిన వారికి లైసెన్సులు జారీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఏది ఏమైనా వాహనదారులు తమ ప్రాణాలను రక్షించుకొని ఎదుటివాడు ప్రాణాలను రక్షించడమే భద్రతలో ఉన్న ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. తెలిసి తెలియని డ్రైవింగ్ తో రోడ్లపై ప్రమాదాలకు గురై అన్యం పుణ్యం తెలియని మనుషులు యువకులు మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు గంటకు 10 మంది చొప్పున రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నట్లు సర్వేలు బట్టి తెలుస్తుందని ఆయన అన్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణం బలిగొనడం పరిపాటిగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బైకులు నడిపే యువకులు స్పీడును నియంత్రించలేక రోడ్డుపై పడిపోయి తలకు బలమైన గాయం అవ్వడం వల్ల చాలామంది చనిపోవడం జరుగుతుందని ఆయన అన్నారు. దైవ సంకల్పంతో జరిగే మరణాల కంటే కోరి తెచ్చుకునే మరణాలే ప్రతినిత్యం ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రమాదాలను నియంత్రించడం మనిషి చేతుల్లోనే ఉందని అది భయం భక్తితో డ్రైవ్ చేస్తే ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రైవేటు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు స్థానిక సీఐ సతీష్ కుమార్ ఎస్సై మేడ ప్రసాద్ అన్ని ప్రైవేటు కాలేజీలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

నేడే మెగాస్టార్ చిరంజీవి 'ఆటకావాలా పాట కావాలి'

ఖమ్మం, జనవరి24(నినాదం న్యూస్): స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మంలో సాయంత్రం 6 గంటలకు మొగిలి ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పాటలతో డాన్సులతో ఆట కావాలా పాట కావాలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమెడియన్ యాంకర్ మొగిలి గుణకర్ తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా మాట్లాడుతూ కళాపోషకులు కళాభిమానులు చిరంజీవి అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ కన్వీనర్ సభాధ్యక్షులు శ్రీ జల్లా లక్ష్మీనారాయణ కోరినారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ విశిష్ట అతిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, సాయి శ్రీ డెవలపర్స్ అధినేత కమర్తపు శ్రీధర్, జబర్దస్త్ ఫేమ్ కంద్రాతి చంద్రశేఖర్, జీ తెలుగు అమ్మాయిగారు సీరియల్ ఫేమ్ కుమారి హిమవర్ష, చిరంజీవి అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరేశం గౌడ్ తదితరులు పాల్గొంటున్నారు. సమావేశంలో మూడు ఇంటర్నేషనల్ అవార్డు విన్నర్ ప్రముఖ గాయనీయమణి వంజా మాలతి నాయుడు, ప్రముఖ భక్తి గీతాలు గాయకులు నాగసాయి మరియు కార్యక్రమా ఆర్గనైజర్ పేరం నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మంలోని కళాభిమానులు, ప్రేక్షక దేవుళ్ళు, చిరంజీవి అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం
నగర కమిటీ నేతలను సత్కరించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, జనవరి24(నినాదం న్యూస్): ఇటీవల కాలంలో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన నగర అధ్యక్షులు యలమందల జగదీష్ , ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తుమ్మల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శాలువా తో సత్కరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాయి బ్రాహ్మణులందరు కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరానికి ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు తో పాటు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ఆహ్వానించ నున్నట్లు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో ఖమ్మం నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో మెగా వైద్య శిబిరం

ఆళ్లపల్లి జనవరి 24 నినాదం న్యూస్): పోలీసుల ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ సింగారం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఇల్లందు డీఎస్పీ చంద్రబాను పాల్గొన్నారు. అనారోగ్య బాధితులకు రోగాన్ని బట్టి ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం నిత్యవసర సరుకులు అందజేశారు. డీఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి జబ్బు రాదని అన్నారు. అనంతరం క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రతీష్ ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, మొబైల్ టీం డాక్టర్ శరత్, చంద్ర, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, హెచ్ సి కృష్ణమూర్తి, చంద్రశేఖర్, ఏ ఆర్ ఎస్ ఐ లక్ష్మణ్, హెల్త్ డాక్టర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి ఏఎన్ఎం సుగుణ, హెల్త్ అసిస్టెంట్ నరేష్, శ్రీధర్ బాబు, ఆశ వర్కర్లు పోలీస్ సిబ్బంది ఉపేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు

వైరా జనవరి 24 (నినాదం న్యూస్) వైరా నియోజకవర్గ కేంద్రం లోని శాస్తానగర్ శ్రీ సత్యసాయి వేద పాఠశాల ఆవరణలో భగవాన్ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వళ్ల దుర్గాప్రసాద్ సత్యసాయి సేవసమితి ట్రస్టుసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్య సాయిబాబా ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంఅభివృద్ధి చెందాలని వ్యవసాయ రంగం పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరారు. సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్ కల సహకారమైందని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్త వెంకటేశ్వరరావు సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

మణుగూరు జనవరి 24(నినాదం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో గుట్ట మల్లారం ప్రాంతంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాలన్నీ ఐక్యంగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి పాటు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో వారు కల్పించిన రిజర్వేషన్లు హక్కులతో ఈరోజు మీ ముందు నేను శాసనసభ్యుడిగా మాట్లాడటం జరుగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా రాజ్యాంగ రూపొందించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ భవనానికి నిర్మాణం పూర్తి వరకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న సింగరేణి కాలరీ సంస్థ ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు సహకారం అందించడం ఇది ప్రజలకు శ్రేయస్కారంగా ఉండటం చాలా హర్షించదగ్గ విషయమని అని అన్నారు. అలాగే సింగరేణి విస్తరణ కూడా స్థానిక ప్రజలు సహకరించాలని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజ్యాంగ విధుల్లో ప్రజల సమస్యల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులను ఎమ్మెల్యే సాలువ పూలదండలతో సత్కరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీనిని అందరు గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి మానవుడు వినియోగించుకోవాలని అప్పుడే సమసమాజ స్థాపనకు వీలు కుదురుతుందని ఆయన అన్నారు. రాజ్యాంగ విధులకు ఆటంకం కల్పించే విధంగా ఏ పౌరుడు ప్రవర్తించకూడదని చట్టానికి లోబడి పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

బాలికలు ధైర్యంగా ఉండాలి: జిల్లా జడ్జి సునీత కుంచాల

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్) : బాలికలు ధైర్యంగా ఉండాలని, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని జిల్లా జడ్జి సునీత కుంచాల సూచించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులతో కలిసి జిల్లా కోర్టు నుంచి ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించగా న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యంతో పాటు ఇతర సమస్యలు ఏవి ఎదురైనా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు చెప్పాలని, నెలసరి సమస్యలపై చర్చించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. డీసీపీ బస్వారెడ్డి మాట్లాడుతూ బాలికలు ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా 1098 కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక ల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయమూర్తి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉన్నత స్థాయి లో ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా జడ్జి కుంచాల సునీతను ఆదర్శంగా తీసుకోవాలని, అభివృద్ధి పథాన అడుగులు వేస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం అర్సపల్లి, గుండారం, మల్లారం, సిర్నాపల్లి పాఠశాలల విద్యార్థినులకు దాతల సహకారంతో సానిటరీ నాప్కిన్ లు అందజేశారు. కార్యక్రమంలో బీసీటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, గౌరవ సలహాదారు రమణస్వామి, సత్యనారాయణ, విజయ్ కుమార్,రాజ్ కుమార్ సుబేదార్, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డబ్బుల కోసం స్నేహితుల హత్య

- 24 గంటల్లో రెండు మర్డర్లు.. వారం రోజుల్లో ఛేదించిన కేసులు

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్) : బంగారం, వెండి దొరుకుతుందని ఆశతో ఖర్చు చేసిన వెయ్యి రూపాయల కోసం ఒక స్నేహితుడిని మట్టు బెట్టారు ఇద్దరు. ఆ స్నేహితుడు తమ వెంట రాగా చూసిన మరో స్నేహితుడిని కేసు బయటకు పొక్కకుండా ఉండేందుకు అతడిని నీటముంచి చంపేశారు. 24 గంటల్లో జరిగిన డబుల్ మర్డర్ కేసులను పోలీసులు వారం రోజుల్లో చేదించారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఎసిపి కథనం ప్రకారం నిజామాబాద్ నగరంలోని మహ్మదీయ కాలనీకి చెందిన ప్లంబర్ పని చేసే అమర్ ఖాన్ అలియాస్ అమ్ము, మహ్మదీయ కాలనీకి చెందిన వెల్డ్ ర్ గా పనిచేసే రియాజ్ ఖాన్, ఆటో నగర్ కు చెందిన కూలి పని చేసే మహమ్మద్ బహదూర్, బాబాన్ సాహెబ్ పహాడ్ కు చెందిన కూలి పని చేసే సయ్యద్ యూసుఫ్ లు నలుగురు స్నేహితులు. వేరు వేరు పనులు చేసే నలుగురు స్మశాన వాటిక వద్ద శవాలను కాల్చిన బూడిద సేకరించి అందులో బంగారం, వెండి ని వెతికే పనిచేస్తుండేవారు. ఈ నెల 18న అమర్ ఖాన్, రియాజ్ ఖాన్, మహమ్మద్ బహదూర్ (40) లతో కలిసి బైక్ పై బాబా సాహెబ్ పహాడ్ నుంచి ఆర్మూర్ రోడ్డులో గల విజయ్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద నిజాం సాగర్ కెనాల్ ను అనుకుని ఉన్న స్మశాన వాటికలో బూడిదను సేకరించి మడుగులో కడిగిన వారికి బంగారం, వెండి అనవాళ్లు దొరకలేదు. అక్కడ నుంచి బయలు దేరి మార్గమధ్యలో మద్యం సేవించి గూపన్ పల్లి స్మశాన వాటిక వద్ద బూడిదను సేకరించి పూలింగ్ వాగులో కడిగిన అక్కడ వారికి ఎలాంటి దొరకలేదు. కాని తనకు రూ.1000 ఖర్చు అయిందని అమర్ ఖాన్, బహదూర్ తో గొడవ పడ్డారు. తర్వాత అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లు బహదూర్ ను చంపుదామని నిర్ణయించుకుని ఓ కట్టె తీసుకోని దానితో పూలాంగ్ ఒడ్డున ఉన్న బహదూర్ తలపై మోది హత్య చేసిన డెడ్ బాడీ నీటిలో పారేసి వెళ్లిపోయారు. 19న బాబాన్ సహబ్ పహాడ్ వద్ద యూసుఫ్ నిన్న మీ వెంట వచ్చిన బహదూర్ ఎక్కడ అని అడిగాడు. అప్పుడు అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లు తమతో బహదూర్ వెళ్లేటప్పుడు చూసిన యూసుప్ ద్వారా విషయం బయటకు వస్తుందని అతన్ని చంపాలని పథకం వేశారు.స్నానం చేసి వద్దామని యూసుఫ్ ను నమ్మించి బైక్ పూలాంగ్ బాబాన్ సాహబ్ పహాడ్ ప్రాంతంలోని జాలి తలాబ్ కు తీసుకుని వెళ్లి స్నానం చేస్తున్నట్లు నమ్మించి అతడిని నీట ముంచి చంపేశారు. యూసుఫ్ చనిపోయిన విషయం 6 వ టౌన్ పోలీస్ స్టేషన్ లో నీట మునిగి చనిపోయినట్లు కేసు నమోదు అయింది. అయితే నలుగురు మిత్రులు ఇద్దరిలో ఒక్కరు హత్యకు గురికావడం, మరొకరు నీట మునిగి చనిపోవడంతో నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో కేసును ప్రతిష్టాత్మకంగా సాంకేతిక ఆధారాలతో అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లను అదుపులోకి తీసుకోవడం తో ఈ రెండు హత్య కేసు కొలిక్కి వచ్చాయి. అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

అందరి సహకారంతో నగర సుందరీకరణ

- నగర మేయర్ నీతూ కిరణ్

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్) : అందరి సహకారంతో నిజామాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామని నగర మేయర్ నీతూ కిరణ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్ళీ అవకాశం వస్తే ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 27న మా పాలన పూర్తవుతుందని, మా పాలనలో ప్రజలకు ఏం చేశామో అన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ముఖ్య ఉద్దేశ్యంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి కోసం సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్త, జీవన్ రెడ్డి, బాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన మున్సిపల్ కార్యాలయాన్ని మా పాలన పూర్తి చేశామని గుర్తు చేశారు. కౌన్సిల్ హాల్ ను అద్భుతంగా నిర్మించామన్నారు. రఘునాథ చెరువును నిజామాబాద్ ప్రజలకు బహుమతిగా ఇచ్చామని, రఘునాథ చెరువుకు ఎన్నో డిజైన్లు చేసి నిర్మాణానికి తుది రూపం ఇచ్చామని, ఆహ్లాదం కొరకు రఘునాథ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా రూపొందించామన్నారు.నగరంలో ప్రజల ఆరోగ్యం కొరకు పార్కులలో ఓపెన్ జీమ్, రైల్వే కమాన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అర్ యు బీ నిర్మించిన ఘనత మాకే దక్కిందన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగా పార్టీలకతీతంగా అన్ని డివిజన్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. ఇంటింటికి నీరు వచ్చే విధంగా కృషి చేశామని, నాగారం లో కోటిన్నర రూపాయలతో నల్లా కలెక్షన్లు ఇచ్చామని, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు 330 మంది కార్మికులను, కొత్త వాహనాలను తీసుకోవడం జరిగిందని, నగర సుందరీకంలో భాగంగా 20 కిలోమీటర్ల మేర సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. నగరంలో అనేక వైకుంఠధామాలు నిర్మించామని, నగరంలో ఐటిఎఫ్ నిర్మించి యువతకు ఉపాధి కల్పించామన్నారు. స్మార్ట్ సిటీ లాగా నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమారాణి, యమున ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

వైరా జనవరి 24 (నినాదం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డే, విస్తృత కార్యవర్గ సమావేశం శుక్రవారం పి సత్యనారాయణ అధ్యక్షత జరిగింది.మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య సూరి కార్యదర్శి నివేదికను ప్రవేశపె ట్టారు. ఆర్థిక నివేదికను యన్.పెంటయ్య ప్రవేశ పెట్టగా సభ్యులు చర్చించి ఆమోదించారు. ఆత్మీయ అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటుందని ప్రభుత్వాలు మారినా నేటికి సమస్యలు పరిష్కారం కాలేదని వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ పరిష్కారం చేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కు 2023 జనవరి నుండి నేటివరకు అయిదు డీఆర్‌లు పెండింగ్ పెట్టిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న అయిదు డీఆర్‌లు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి వేణు మాట్లాడుతూ గత మార్చి నుండి రిటైర్ అయిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన రిటైర్మెంట్ ఇవ్వకుండా యిబ్బంది పెట్టడం సరైనది కాదని వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ 2023 జూలై నుండి అమలు కావాలసిన పీ.ఆర్ సి నివేదిక ను వెంటనే తెప్పించి అమలు చేయాలని ఆర్థిక పరిస్థితి భాగా లేదని 2023 జనవరి నుండి అమలు కావాలసిన డీ.ఆర్ లు వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల భాగస్వామ్యంతో రాష్ట్రస్థాయిలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభు త్వ విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి అని రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉపాది క్షులు బొర్రా రాజా మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన అన్నిరకాల సహకారం తను అందిస్తానని అన్నారు.మరొక విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మన జిల్లా రాష్ట్ర మంత్రులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు.యింకా ఈ కార్యక్రమంలో మధిర యూనిట్ అధ్యక్షులు వేంకటేశ్వరరావు తల్లాడ అధ్యక్షులు శేషభూషణం నేలకొండపల్లి అధ్యక్షులు రంగారావు మున్సిపల్ చైర్మన్ జయపాల్ జిల్లా కౌన్సిలో చల్లా కృష్ణారావు అసోసియేట్ అధ్యక్షులు వాస్ దాస్ సుబ్బయ్య శారద సిహెచ్ ఎస్‌వి ప్రసాద్ సామినేని వెంకటేశ్వర్లు బోడ పంతులు మరియు వైరా ఏటీఓ ప్రసన్నకుమార్ వైరా ఎస్‌టీఓ ఎల్లయ్య ఖమ్మం ఎస్‌టీఓ వేలాద్రి టిఎన్‌జిఓఎస్ ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ యస్‌బిఐ మేనేజర్ వెంక టరెడ్డి పాల్గొని సందేశాలు ఇచ్చారు.అనంతరం సీనియర్ పెన్షనర్స్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం మాక్సివిజన్ వారిచే కంటిపరీక్షలు నిర్వహించారు.

మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- శాఖల సమన్వయంతో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి
- మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

నర్సంపేట, జనవరి 24(నినాదం):
నర్సంపేట పట్టణం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్, ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ వారి సహకారం తో "జాతీయ బాలికల దినోత్సవం, జనవరి-24" సందర్భంగా బాలికలకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతా రావు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" బాలికలను ఉద్దేశించి మాట్లాడుచు ఆడపిల్లలు ధయిర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదిగి అన్ని రంగాలలో అభివృద్ధి ని సాధించాలని పిలుపు నిచ్చారు. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్న చూపు చూస్తున్నారు. అంతే కాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారు.పుట్టిన తర్వాత అనేక ఆంక్షలు విధించి వివక్షత కు గురి చేస్తున్నారన్నారు.సమాజం ఆడపిల్లలు ఎదుర్కొనే అస మానతల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి భారత దేశంలో ప్రతీ సంవత్సరం 2008 సంవత్సరం నుండి జనవరి, 24 న నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమం లో భాగంగా "జాతీయ బాలికల దినోత్సవం" జరుపుకొంటున్నామని తెలియజేశారు. ఆడపిల్లలు ఆపదలు, సమస్యలు ఎదురైనపుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098 మరియు పోలీస్ -100 టోల్ ఫ్రీ నంబర్స్ కి సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చునని తెలిపారు. బాలల అక్రమ రవాణా పై అవగాహన కలిగి అపరి చిత వ్యక్తుల పట్ల నిరంతరం అప్రమత్తం గా ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఆర్ పి సుశీల, ఉపాధ్యాయ సిబ్బంది నిర్మల, అరుణకుమారి, వాణి, రాధిక, సుజాత, స్వరూప, పద్మ, శ్రీలత, దివ్య, షేహనాజ్, షౌరి అసంతీనా, వ్యాయామ ఉపాధ్యాయులు స్వామి,బాలికలు పాల్గొన్నారు.

రేసు నర్సమ్మ కు బీజేపీ నాయకులనివాళులు

నర్సంపేట, జనవరి 24(నినాదం):
బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాతృమూర్తి రేసు నర్సమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి, బీజేపీ నాయకులతో కలిసి శుక్రవారం పరామర్శించడం జరిగింది,ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నరసింహా రాములు, గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడీ మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), ఠాకూర్ నాగరాజు సింగ్, శీలం సత్యనారాయణ, పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ శివాంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, వాల్లాజీ నరేందర్, తౌటం నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్, గంధం రాజు యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, బానోత్ రాజేందర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, వేల్పుల విక్రమ్, పులిపాక అశోక్, గుగులోతు నరేష్, సురేష్,జన్ను క్రాంతి, బషీకే శోభన్ తదితరులు పాల్గొన్నారు,

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జనవరి 24(నినాదం):
లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు రెడ్డబోయిన రాజు - రమ దంపతుల కూతురు అమల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో శుక్రవారం నర్సంపేట శాసనస భ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం పాల్గొని చిన్నారి అమలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,పీసీసీ మెంబెర్ పెండెం రామానంద్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,నర్సంపేట మండల పార్టి అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్,వరంగల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,గ్రామ పార్టి అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీరా నంద్యా నాయక్,తప్పేట సూరయ్య, స్వామి,వెనుకతల ఇంద్రయ్య,గొట్టే శివ,తలబోయిన రాజు,తాళ్లపెల్లి స్వామి,గొట్టే ఐలయ్య,కడిదెల రాజుకుమార్,తప్పేట అఖిల్,మైదం రాము,లింగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు,కా ర్యకర్తలు పాల్గొన్నారు★

గ్రామ సభలో హెల్త్ క్యాంపు

మంగపేట, జనవరి 24 (నినాదం న్యూస్):
మండలంలోని బోరునర్సాపురంలో శుక్రవారం నిర్వ హించిన ప్రజా పాలన గ్రామ సభ సందర్భంగా మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. హెల్త్ క్యాంపు వద్దకు వచ్చిన వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపెర్ వైజర్ పి.ఇంద్రావతి, ఏఎంఎం ఎట్టి జమునారాణి, ఆశా కార్యకర్తలు ఇ.వసంత, కె.శోభ, బి.వసంత, ఏ.సరిత తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి

భూపాలపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్):
నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువొక్కటే సాధనమని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం, బాల్య వివాహాలు అనేవి బాలికల అభివృద్ధికి అతిపెద్ద ఆటంకాలు అని వాటిని అధిగమించి ముందుకు సాగాలని జడ్జి సూచించారు. పాఠశాలలో జరుగు తున్న క్రీడాపోటీలును జడ్జి ప్రారంభించి విద్యార్థినులతో కలిసి కాసేపు కబడ్డీ ఆడారు. ఈ కార్యక మంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సమ్మయ్య, అధ్యాపకులు శిరీష, సుశీల, పెద్దన్న, పిడి తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 24(నినాదం): పేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు.అర్హులందరికీ అండగా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని, పదేళ్లలో ఏమి చేయాలనీ ప్రతిపక్ష పార్టీలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, ప్రజా పాలన అందిస్తు న్నామని, ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలు ఈనెల 26 నుండి అమలు చేయను న్నామని వివరిం చారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడేద్ల మాదిరిగా ముందుకు సాగి స్తున్నమన్నారు. నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీ లను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా మహిళలకు బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణి, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. మిగిలిన హామీలము నేడు ఎంతో ఘనంగా అమలు చేస్తున్నామని వివరిం చారు, గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల పంపిణీ జరిగిందని విషయాన్ని గుర్తు చేశారు, నిజమైన అర్హులకు తప్పకుండ పథకాలు అమలు జరుగుతాయాని, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలనీ చూస్తున్నారని, ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ పక్రియ నిరంతరం ఉంటుందని, ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని గుర్తు చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో గత పాలకులు కొత్త రేషన్ కార్డు , కొత్త ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. ప్రస్తుతం బీఆర్ ఎస్ నాయకులు నక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలో నేరుగా తిరుగుతున్నానని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికా రులు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కౌన్సిలర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

- కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన మాజీ కౌన్సిలర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట జనవరి 24(నినాదం):
కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ - స్వామి దంపతులపై కాంగ్రెస్ పార్టీ గుండాలు నిన్న సాయంత్రం చేసిన హత్యాయత్నం చాలా అమానుషమన్నారు.గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న టైంలో టీయుఎఫ్ డిసిఓ తో ద్ మంజూరైన నిధులతో టెండర్లు పూర్తై పనులు చేస్తున్న 20 మంది కాంట్రాక్ట్ అగ్రిమెంట్లను ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన సొంత ఏజెన్సీ కాంట్రాక్టర్లకు ఇప్పించడం పనులు చేయించడం అధికార దుర్వినియోగమన్నారు.రోడ్డు వేడెల్పులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు సమ్మతమేనన్నారు.రోడ్డు వెడల్పులో భాగంగా శివరాత్రి స్వామి - వెంకటమ్మ ఇంటి గోడ కూల్చే కుట్ర చేసి మున్సిపాలిటీ అధికారుల అనుమతులను మాటలను బేఖాతరు చేసి కాంగ్రెస్ గుండాలు వారి పై దాడి చేయడం అక్రమన్నారు.కాం గ్రెస్ వాళ్లకు ఒక న్యాయం, ఇతరులకు,సామాన్యులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. మహిళా పైన విచక్షణ రహితంగా దాడిచేస్తుంటే పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన స్పందన లేదని ఆరోపించారు.ఏ ఒక్క పోలీస్ అధికారి కూడా ఇప్పటివరకు దాడి జరిగిన స్థలానికి రాకపోవడం దారుణమన్నారు.దెబ్బలతో పోలీస్ స్టేషన్ కు వెళ్తే రసీదు ఇచ్చే వారు కూడా కరువయ్యారని పేర్కొన్నారు.15,20 సంవత్సరాల నుంచి ఇలాంటి విచక్షణ రహిత దాడులు,రాజకీయ వాతావరణం నియోజకవర్గంలో ఎప్పుడు లేవన్నారు.దెబ్బలతో పోయిన మహిళకు అవమానపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అసైన్డ్ భూములలో గత 30 సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులు పెడుతుంటే వారితో సెటిల్మెంట్ చేసుకోవాలని పోలీసులు చెప్పడం హాస్యాస్పద మన్నారు.ప్రతి ఒక్క పోలీస్ అధికారికి నేను ఫోన్ చేయడం జరిగింది కానీ ఏ ఒక్క పోలీస్ అధికారి నా ఫోను రిసీవ్ చేసుకోలేద

న్నారు.ఏ ఒక్క కార్యకర్తకు ఎలాంటి నష్టం జరిగిన ఇకపై సహించేది లేదన్నారు. దాడి జరిగిన తర్వాత పిటిషన్ తో పోలీస్ స్టేషన్ కి వెళ్తే శివరాత్రి స్వామి ఫ్యామిలీని బయట నిలబెట్టి మొదట స్టేషన్లోకి కాంగ్రెస్ వాళ్ళని పిలిపించి వారితో మంతనాలు జరిపి కుట్రలు చేసి ఎమ్మెల్యే జెసిబి డ్రైవర్తో ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టడం జరిగిందని ఆరోపించారు.డ్రైవర్ తో శివరాత్రి స్వామికి ఏమి సంబంధం? ఆ డ్రైవర్ కుల గోత్రాలు అతనికి ఎలా తెలుస్తాయని పెద్ది ప్రశ్నించారు.- దాడి చేసిన వారిని వదిలేసి దెబ్బలు పడిన వారి పైన ఉల్టా కేసు పెట్టడం నర్సంపేట పోలీసులకు మాత్రమే చెల్లుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పోలీసులు కలిసి నర్సంపే టలో కబ్జాలకు కమిషన్లకు ,వసూళ్లకు వాటాలకు,పాల్పడుతూ అరాచకాలను సృష్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోత్ రామస్వామినాయక్ , క్లస్టర్ బాధ్యతలు బండి రమేష్ ,కౌన్సిలర్ దేవోజు సదానందం ,బీఆ ర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు ,పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, యూత్ పార్టీ కార్యదర్శి నాయిని వేణు చంద్ , వార్డు అధ్యక్షులు బిరం నాగిరెడ్డి,సంపంగి సాలయ్య,మద్దెల సాంబయ్య,పైసా ప్రవీణ్,చుక్క అనిల్, పల్నాటి సాంబయ్య ,బాబు,ఎండి ఇర్ఫాన్,నాయకులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

2.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

మంగపేట, జనవరి 24 (నినాదం న్యూస్):
గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను మండలంలోని కమలా పురంలో పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మంగపేట పోలీస్ స్టేషన్ లో ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బూర్గంపహాడ్ ఏటూరునాగారం ప్రధాన రహదారిపై గురువారం రాత్రి మంగపేట మండలంలోని కమలాపురం ఆంజనేయ స్వామి గుడి దగ్గర పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తుల కదలికలు అనుమానా స్పదంగా ఉండడంతో వారిని విచారించగా వారు వాజేడు మండలంకు చెందిన మొరం కుమార్ (25) తండ్రి మాసయ్య , వెంకటాపురం మండలంకు చెందిన వావిలాల సంతోష్ (24) తండ్రి పోషాలు, నరందాసరి ప్రవీణ్ కుమార్ (19) తండ్రి బాలు అని తెలిసింది. వారి దగ్గర ఉన్న బ్యాగు చెక్ చేయగా ఆ బ్యాగులో 2.5 కిలోల గంజాయి లభించింది. దీంతో మొరం కుమార్, వావిలాల సంతోష్, నరందాసరి ప్రవీణ్ కుమార్ ముగ్గురిపై క్రిమినల్ కేసు నమోదు చేసి శుక్రవారం జ్యూడిషియల్ కస్టడీకి పంపించారు.

పట్టుకున్న గంజాయి విలువ ౬౩ వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. గంజాయి పట్టుకున్న అధికారులను అభినందించారు. ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని తల్లిదండ్రుల గుర్తించి వారిని సరైన మార్గంలో పయనించే విధంగా బాధ్యతతో వ్యవహరించే విధంగా చర్యలు తీసు కోవాలని అన్నారు. గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని, గంజాయి సమాచారం తెలిపిన వారికి సరైన పారి తోషికం ఇవ్వడం జరుగుతుందని, సమాచారం ఇచ్చిన వారి వివరా లను కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చుక్కయ్య, కానిస్టేబుల్స్ మోహన్ , ప్రసాద్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తాం

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్):
అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.<శుక్ర వారం ప్రజాపాలన సందర్భంగా ఘనపురం మండలం చెల్పూర్, మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామస భలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో భాగంగా జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత నాలుగు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన దరకాస్తులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబ డిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబా

నికి అందిస్తామని తెలిపారు. ఇప్పటికే అధికారులు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను సర్వే నిర్వహించడం జరిగిందని, గ్రామస భలలో చదివి వినిపించిన జాబితాలో పేర్లు నమోదు కానీ కుటుంబాల వ్యక్తులు తిరిగి గ్రామ సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద దరకాస్తులు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇదిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులైన వారందరికీ అందిస్తా మని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గణపురం, మొగు ల్లపల్లి మండల ప్రత్యేక అధికారులు కుమారస్వామి, సునీత, తహ సిల్దార్లు సత్యనారాయణ స్వామి, సునిత, ఎంపీడీవోలు భాస్కర్, మహబూబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్

నర్సంపేట, జనవరి 24(నినాదం):
అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రజా పాలన నిలుస్తుందని స్థానిక కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ గారు అన్నారు.నర్సంపేట పట్టణం లోని 19వ వార్డులో శుక్రవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంద న్నారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు . ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు 500లకే అందిస్తున్నామని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, చింతల మౌనిక, టీపీఎస్ సంధ్యారాణి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందే రంజిత్, కొలువుల పవన్, కొలువుల శివ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమత్తులు వెంటనే చేయాలి

మహాముత్తారం, జనవరి 24 (నినాదంన్యూస్):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం- నర్సింగాపూర్ మధ్య రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు కోరారు. రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడి వాహన దారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లికి వెళ్లేందుకు ప్రధాన రహదారి కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుం టాయని, రోడ్లు గుంతలమయమై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేయుం చాలని ఆయన కోరారు.

అఖండహరినామ సంకీర్తనలో బోర్లగూడెం భజనమండలి

మహాముత్తారం, జనవరి 24, (నినాదంన్యూస్): తిరుమల తిరుపతి దేవస్థాన హిందుదర్మ ప్రచార పరిషత్ ఆద్వర్యంలో జరిగిన అఖండ హరినామ సంకీర్తనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం బోర్లగూడెం శ్రీ భక్తాంజనేయ భజన మండలికి అవకాశం దక్కింది. భజన మండలి చైర్మన్ అందె భాస్కరాచారి ఆద్వర్యంలో పురోహితులు కాగితపు వేంకటాచారి తిరుమలలోని బేడీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అఖండహరినామ సంకీర్తన కార్యక్రమంలో భజనమండలి సభ్యులు సుదాటి జగపతిరావు, ఆలూరి సత్తిరెడ్డి, బానోత్ లాక్కునాయక్, హట్కర్ జగన్ నాయక్,ఓదెల భాస్కర్, మామిండ్లపల్లి శ్రీనివాస్ రావు, ముదురుకోల్ల రవి, మాలోత్ నవరామ్, భూక్య రతన్ సింగ్, లావుడ్య రాజరామ్, మాదరి సమ్మయ్య, గుండాల రాజయ్య, పంతకాని సమ్మయ్య, ముక్లోత్ సీతునాయక్, రమేష్ తదితరులు పాల్గొని హరినామ సంకీర్తనలు గానం చేశారు. మారుమూల ప్రాంతం నుండి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని సన్నిదిలో హరినామ సంకీర్తనలో పాల్గొనే అవకాశం రావడం ఎంతో ఆనందానికి గురిచేసిందని భజనమండలి చైర్మన్, సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

మల్కాజిగిరి ఆంజనేయ స్వామి
నూతన ఆలయ కడప ప్రతిష్ఠ

మేడ్చల్ ప్రతినిధి,జనవరి25, (నినాదం న్యూస్):
మల్కాజ్‌గిరి ఆంజనేయ స్వామి దేవయలం నూతన నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు పరిశీలించారు. అనంతరం కడప ఏర్పాటు పనులకు ఆయన కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారం భించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మంగా పురం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మో త్సవాలకు ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డికి ఆలయ కమిటి సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈఓ రవీందర్ రెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, సుధాకర్ గుప్తా, మురళి చారి తదితరులు. ఉన్నారు.

విద్యార్థి దశనుంచే
ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి
-రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఎసిపి ఎ.బాలాజీ

చేవెళ్ల జనవరి 24(నినాదం న్యూస్):-
విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఎసిపి బాలాజీ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఎసిపి ఎ.బాలాజీ మాట్లాడుతూ... మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడవపడ్డని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనల కు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం, కళాశాల డైరెక్టర్ ఇంద్రా సేనా రెడ్డి, పోలీసు సిబ్బంది , కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు విద్యను అందించేందుకు కృషి చేయాలి

అల్వాల్, జనవరి 24 (నినాదం న్యూస్) :
పేద ప్రజలకు నామమత్రము రుసుముతో విద్యను అందించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. వెంకటాపురం దినకర్ నగర్ లో స్కూల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నిర్వాహకులు ఫౌండర్ సెల్వ రాజు ,కరస్పాండెంట్ లత రాజు , ప్రిన్సిపల్ రెజినా లెస్లీన్, ప్రియాంక ,లెస్లీన్ రాజు ,కింగ్స్ లీన్ స్థానిక నాయకులు అశోక్ రెడ్డి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి అన్ని విధాల కృషి

అల్వాల్, జనవరి 24 (నినాదం న్యూస్) :
ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.మల్కాజ్ గిరి ఆంజనేయ స్వామి దేవయలం నూతన నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించి అనంతరంగడప ఏర్పాటు పనులకు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఆలయ నిర్మాణ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు
అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

చేవెళ్ల జనవరి 24(నినాదం న్యూస్):-
గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేయలేని పనులను,సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో అనేక అభివృద్ధి పనులను చేస్తున్నారని శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మండలం పరిధిలోని ముడిమాల గ్రామంలో 15 లక్షల నిధులతో, సిసి రోడ్డు, పలుగుట్ట గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సి సి పనులను,కుమ్మేర గ్రామంలో 10 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులకు స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మ్యూడిమల పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు పడాల వెంకటస్వామి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ మర్పల్లి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సీసి శంకుస్థాపనపల్లిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయంలో ఎలాగైతే గ్రామ సభలో పెట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేశారో, ఆ దిశగా ప్రజల వద్దకు పాలన అందిస్తుందని అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరంలో చేయలేని పనులను, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందే విధంగా గ్రామ సభలు పెట్టి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. నూతన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు రైతు ఆత్మీయ భరోసా వంటి అనేక పథకాలను ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి పథకాలను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, లిస్టులో మా పేరు రాలేదని ఆందోళన చెందకూడదని, లిస్ట్ లో పేరు రానివారు మళ్ళీ అప్లై చేసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గిడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ పాండు యాదవ్ బాలవంత్ రెడ్డి గోపాల్ రెడ్డి వెంకటేష్ గుప్తా పడాల ప్రభాకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు మల్లేష్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు వివిధ గ్రామాల ప్రజలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతకు, సురక్షిత ప్రయాణానికి డ్రైవర్లదే ప్రముఖ పాత్ర

- జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు
- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జీడిమెట్ల డిపో ఉత్తమ డ్రైవర్లకు సన్మానం
- డ్రైవర్స్ డే సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించిన ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బంది

కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్):
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జనవరి 24 శుక్రవారం డ్రైవర్స్ డే వేడుకలను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో ప్రత్యేకంగా నిర్ణయించిన డ్రైవర్స్ డే వేడుకల జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న అత్యుత్తమ డ్రైవర్లను ఎస్సై మహేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి, గులాబీ పుష్పాలందించి ఘనంగా సత్కరించారు. అనంతరం జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు ఆర్టీసీ డ్రైవర్లతో ప్లే కార్డ్స్ చేత పట్టుకొని, బ్యానర్ ప్రదర్శిస్తూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రత్యేకతను చాటుతూ షాపూర్ నగర్ నుండి గాజులరామారం చౌరస్తా వరకు అక్కడి నుండి డిపో వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు ఇతర సిబ్బంది పాల్గొని రహదారి వెంట వెళ్లే ఆర్టీసీ డ్రైవర్లతో పాటు వాహనాలు నడిపే డ్రైవర్ల అందరిని ఆపి గులాబీ పుష్పాలు, మిఠాయిలు అందజేస్తూ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు డిపో మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ డ్రైవర్ల అందరూ రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. డ్రైవర్లు తమ విధి నిర్వహణలో విధిగా సీట్ బెల్టులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరంగా భావించాలని సూచించారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాలు వెళ్లే ప్రత్యేక లైన్లో ప్రయాణించే ప్రతి వాహనాన్ని గమనిస్తూ ఆర్టీసీ డ్రైవర్లు తమ విధులు నిర్వర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కేవలము డ్రైవర్ల ద్వారానే సాధ్యమని అందుకు ప్రతి డ్రైవర్ సహకరించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించడంతోపాటు డ్రైవింగ్ చేసే సమయంలో ఇతర విషయాలను ఆలోచించకుండా కేవలం తమ వాహనం ప్రమాదానికి గురికాకుండా ఉండే విధంగా జాగరుకతతో నడిపిస్తే అందులో ప్రయాణించే ప్రయాణికులంతా సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చబడతారని వివరించారు. రోడ్డుపై వెళ్లే ఇతర వాహనాలను దాటి వెళ్లే సమయంలో ప్రత్యేక దృష్టితో ఇతర వాహనాలు వచ్చిపోయే విషయాలను వాటి వేగాన్ని గమనిస్తూ ఓవర్టేక్ చేయాలని సూచించారు. ఏమాత్రం అజాగ్రత్తగా డ్రైవర్లు వాహనాలు నడిపిన తాము ప్రమాదాలకు గురి కావడంతో పాటు ఎదుటి వాహనాలను సైతం ప్రమాదాల బారిన పడే విధంగా చేసిన వారు అవుతారని వాటిలో ప్రయాణించే అమాయక ప్రయాణికులంతా వారి అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని డ్రైవర్లకు సూచించారు. ప్రతి వాహనాన్ని నడిపే డ్రైవర్లందరూ రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, పక్క నుండి వెళ్లే వాహనాలను ఎదురుగా వచ్చే వాహనాలను వాటి వేగాన్ని గమనిస్తూ ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తలను పాటించాలని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. రోడ్డు నిబంధనలు పాటిస్తాం రోడ్డు ప్రమాదాలు నివారిస్తాం, మద్యం సేవించి వాహనాలు నడప చూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, కార్లు నడిపే డ్రైవర్ల అందరూ విధిగా సురక్షిత బెల్టులను పెట్టుకోవాలని ర్యాలీలో నినాదాలు చేశారు.

రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

- ప్రజాపాలన గ్రామ సభలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి25,(నినాదం న్యూస్):
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నాం అలాగే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతు భరోసా ప్రతి రైతుకు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు అందిస్తామని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందించేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని శామీర్ పేట మండల కేంద్రంలో ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శామీర్ పేట లోని గ్రామసభలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, భూమిలేని రైతులకు నెలకు 1000 ఆర్థిక సాయం లాంటి ఆరు గ్యారంటీల్లో మిగిలిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుపరుస్తుందన్నారు. మేడ్చల్ జిల్లాలో 4,104 మంది రైతులకు 28 కోట్ల రుణమాఫీ జరిగింది. ఘట్కేసర్, పూడూరు, దుండిగల్ సహకార సంఘాల ఆడిట్ నేపథ్యంలోని ఇబ్బందులతో త్వరలో మరో 2 వేల మంది రైతులకు రుణమాఫీ అవుతుందని, శామీర్ పేట మండలంలో 550 మంది రైతులకు 4 కోట్ల రుణమాఫీ జరిగిందని, శామీర్ పేట గ్రామంలో 117 మంది రైతులకు 78 లక్షల రుణమాఫీ జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నాం అలాగే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతు భరోసా ప్రతి రైతుకు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఎంపిడిఓ మమతా బాయి తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి

- సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం

కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్) :
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల మాధవి గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూర్ణ శ్రీశైలం గౌడ్ ఆమెను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యక్రమంలో భాగంగా తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందడి సుదర్శన్ రెడ్డి, కొంపెల్లి పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, గోపాల్ రెడ్డి,, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, కావలి గోపాల్, సంజీవ్ కుమార్, టైగర్ రాములు, నరసింహారెడ్డి, పరశురాములు, రామ్ చందర్, శ్యామల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ సంఘం 475 క్యాలెండర్ ఆవిష్కరణ

నారాయణపేట జిల్లా బ్యూరో, (నినాదం న్యూస్) :
నారాయణపేట జిల్లా కేంద్రంలోని డిఐఈఓ ఆఫీస్ లో శుక్రవారం సాయంత్రం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ సంఘం 475 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇంటర్ విద్య కమిషనర్ ,నోడల్ అధికారి సుదర్శన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి అధ్యాపకులు అందరూ కృషి చేయాలని తెలిపారు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పళ్ళ రాజు మాట్లాడుతూ కమిషనర్, నోడల్ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతం పెంచుతామని అదేవిధంగా ఫలితాల విషయంలో నారాయణపేట జిల్లాను అగ్రస్థానంలో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, జనరల్ సెక్రెటరీ పరుశురాములు, కోశాధికారి రాజేష్ ,సమన్వయకర్త రామ్ రెడ్డి ,అనంతరెడ్డి, శ్రీను రెడ్డి, విజయ్ కాంత్ ,లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ చివరి సమావేశం

కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్) :
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ చివరి సాధారణ సర్వ సభ్య సమావేశం మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను శాలువాతో సత్కరించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతగా కార్పో రేటర్లను, కో ఆప్షన్ సభ్యులను,అదే విధంగా కమిషనర్,ఎస్.ఈ లను శాలువాలతో సత్కరించి,స్వీట్ బాక్స్, హ్యాంపర్లు అందించి,మేయర్ దంపతుల ఆధ్వర్యంలో జ్ఞాపికలు అందజేసి ధన్యవాదములు తెలుపుతూ సభ్యులను గౌరవించుకున్నారు.అనంతరం ప్రజాప్రతినిధులు మేయర్ దంపతులను శాలువాలతో సత్కరించారు.

పరిటాల రవి వర్ధంతి వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్) :
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పరిటాల రవి 20వ వర్ధంతి వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిటాల రవి మంత్రిగా ఉన్న సమయంలో వారు ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు పరిటాల రవి అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జెట్టి కుసుం కుమార్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపిసీసీ జనరల్ సెక్రటరీ నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కూకట్ పల్లి నియోజవర్గం ఇంచార్జ్ బండి రమేష్ తో పాటు బండి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పులి సందీప్, మోతి శ్రీనివాస్ యాదవ్, అర్వ వెంకట్, గుమస్తా మధు, ప్రభాకర్ రెడ్డి నిర్వాహకులు నీలపాటి కరుణాకర్ రావు, సుండూరి అనంత చౌదరి, అంతయ్య, శశి, కోటేశ్వరరావు, వంశీ, రమేష్, శివాజీ, పరిటాల రవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సింగపూర్ దావోస్ పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలిన మేడ్చల్ జిల్లా నాయకులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి తదితరులు.

అయ్యప్ప సేవకు పురస్కారం

అల్వాల్, జనవరి 24 (నినాదం న్యూస్) :
సచ్చేంతంగా గత 50 సంవత్స రాలుగా అయ్యప్ప టెంపుల్ లో ఉచిత సేవ చేస్తున్నందుకు గాను సామాజిక సేవకుడు భాస్కర్ కు అయ్యప్ప ఆలయ సిబ్బంది సేవకు గుర్తింపుగా మూమెంట్ ప్రధానం చేశారు. అనంతరం భాస్కర్ మాట్లా డుతూ తన ప్రాణం ఉన్నందుకు ఆలయాలలో సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫొటో పెట్టాలి

కొడంగల్, నినాదం న్యూస్ :
జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ,జాతీయ పతాకం పక్కన తప్పనిసరిగా ఉంచాలని అంబేద్కర్ యువజన సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు అన్నారు. గణతంత్ర దినోత్సవం అంటే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినం అని,ఈసందర్భంగా రాజ్యాంగ రూపకర్త ను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కావున జాతీయ పతాకం ఎగురవేసే ప్రతిచోటా అంబేద్కర్ ఫోటో వాడాలని ఆయన అన్నారు.

రైతుభరోసాకి దరఖాస్తు చేసుకోండి

కొడంగల్ నినాదం న్యూస్ :
ఈనెల26 గణతంత్ర దినోత్సవం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని ప్రారంభిస్తుందనీ బొంరాస్ పేట్ మండల వ్యవసాయ అధికారి తులసి ఓప్రకటనలో తెలిపారు. ఈపథకం కింద ఎకరానికి ఏడాదికి12 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేయనుందన్నారు.ఈపథకం కింద ఇప్పటికే లబ్ధిదారులుగా ఉన్న రైతులు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ రైతుభరోసా డబ్బులు ఇంతకు ముందు ఉన్న బ్యాంకు ఖాతాలో కాకుండా మరో ఖాతాలో జమకావాలన్న,2025 జనవరి 1వ తేదీ లోపు కొత్తగా పట్టాపాసుపుస్తకాలు పొందిన రైతులు తమ పట్టాపాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను సంబధిత ఏఓ ల దగ్గర ఈనెల 30 వరకు దరఖాస్తులు సమర్పించాలని ఆమె అన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ చివరి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్

కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ సాధారణ సర్వ సభ్య సమావేశం అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి,కమీషనర్ సాబేర్ అలి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ప్రజాప్రతినిధులకు అభినందనలు, శు భాకాంక్షలు తెలిపి,పాలక వర్గాన్ని ఉద్దేశించి పలు సూచనలు సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,అధికారులు,సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

దుర్గా మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలో ని దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈనెల 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా మెగా బి ఎం డి హెల్త్ క్యాంపు ను నిర్వహిస్తు న్నామని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ జి రాజేష్ కుమార్ ఎంఎస్ ఆర్తో ఆధ్వర్యంలో ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు నిర్వహిస్తామని దానితోపాటు ఉచిత షుగర్ యూరిక్ ఆసిడ్ బిపి ఈసిజి పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్లో గల దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేద ప్రజలకు నిరంతరం కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా తమ సేవలు కొనసాగుతున్నాయని ఈ కార్యక్రమాన్ని పట్టణ మండల పరిసర ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ముగిసిన జమ్మికుంట
మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం

- ఐదేళ్లలో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు
- పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం నేటితో ముగియడంతో మున్సిపల్ కమిషనర్ వీడ్కోలును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాలకవర్గం సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశాన్ని సైతం ఏర్పాటు చేసుకొని ఉన్న నిధులను వివిధ అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది. జమ్మికుంట పట్టణంలో పారిశుద్ధ పనుల కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆరు వాహనాలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. పాలకవర్గం చివరి సమావేశం కావడంతో పాలకవర్గం సభ్యులందరూ కార్యక్రమంలో పాల్గొనగా మున్సిపల్ కమిషనర్ ఆయా ఆధ్వర్యంలో ఘనమైనటువంటి వీడ్కోలును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల మున్సిపల్ పాలకవర్గం జమ్మికుంట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండే విధంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం సహాయ సహకారాలతో జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని రానున్న రోజుల్లో కూడా ఇదే తరహాలో సహాయ సహకారాలు అందించి పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

కస్తూర్బా గాంధీ
బాలికల పాఠశాలలో టిబి వ్యాధిపై అవగహన

జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం టీబి అలర్ట్ ఇండియా – ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకారంతో వావిలాల పి హెచ్ సి పరిధిలోని ఆబాది జమ్మికుంట ఏఏఎం సెంటర్ డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో శుక్రవారం కేశవపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో టీబి వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదని వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని పాఠశాలలోని బాలికలకు అవగాహన కల్పించారు.టీబీ వ్యాధి వ్యాపించు విధానం వ్యాధి లక్షణాలు , తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు. అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసొకొవాలని వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలని బాలికలకు సూచించారు . ఈ శిక్షణా కార్యక్రమం కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారీగా పిహెచ్సి సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇచ్చారు.శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో పాఠశాలలో కళాశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా కరీంనగర్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని ప్రాజెక్ట్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ తిరుపతి తెలిపారు. పాఠశాల లోని బాలికలకు వ్యక్తి గత పరిశుభ్రత చేతుల పరిశుభ్రతల పై అవగాహ కల్పించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ,ఆడపిల్ల సృష్టికి మూలం కాబట్టి ఆడపిల్లలను చదివిద్దాం, ఆడపిల్లలను ఎదగ నిద్దాం, ఆడపిల్లల పట్ల శ్రద్ధ పెడదాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా రాణి, హెల్త్ ఎడుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుప్రియ ఏఎన్ఎం సరళ హెల్త్ అసిస్టెంట్ నరేందర్ ఆశా కార్యకర్త స్వప్న టిబి అలెర్ట్ ఇండియా కమ్యూనిటీ కో ఆర్డినేటర్ తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి

- స్వామివారి సేవకు విరాళాలు అందించాలని కోరారు.
- బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, జనవరి 24(నినాదం న్యూస్): శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ప్రత్యేక పూజలు చేశారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వచ్చేనెల 3 నుంచి పదో తేదీ వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గ తేడాది మాదిరి దాతలు కూడా ముందుకొచ్చి స్వామివారి సేవకు విరాళాలు అందించాలని కోరారు. గతేడాది దాతలు విరాళాలతోనే వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూట్లను మళ్లించి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున,భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పింస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను లోకల్ కేబుల్ టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు విరాళాలను ప్రకటించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుచిత్ర, ఈవో సుధాకర్, పలువురు దాతలు, నాయకులు పాల్గొన్నారు.

జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం పుల్లూరి స్వప్న సదానందంకే

- స్వప్న తల్లిదండ్రులు ఇద్దరు మాదిగలే
- మార్కెట్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయొచ్చు
- హైకోర్టు తీర్పుతో పాలకవర్గం సంబరాలు



జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్): జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా పుల్లూరి స్వప్న సదానందం పై హైకోర్టులో ఉన్న కేసును కొట్టివేయడం జరిగింది. గత కొంతకాలంగా జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న పై ఆమె ఎస్సీ కాదు బీసీ అని అనేక ఫిర్యాదులతో పాటు హైకోర్టులో కేసు వేయడం జరిగిందని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంతకాలంగా జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న పదవి ఒక మాదిగ బిడ్డ కు రావడంతో కొంత మంది జీర్ణించుకోలేక అనేక కుట్రలు కుతంత్రాలతో చేసి గత రెండు నెలల నుండి స్వప్న ఎస్సీ కాదు బీసీ అని గతంలో హైకోర్టులో కేసు వేయగా ఫస్ట్ హై కోర్టు ఎలాంటి ఆధారాలు లేనందున కేసు కొట్టి వేసింది. మళ్ళీ అనేక ఫిర్యాదులు చేస్తూ మరోసారి హైకోర్టులో కేసు వేశారు హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు, సిఐడి అధికారులు, ఇతర డిపార్ట్మెంట్ల నుండి పుల్లూరు స్వప్న కులం పై పూర్తి ఆధారాల సేకరించి జిల్లా కలెక్టర్ హైకోర్టుకు ఒక నివేదిక సమర్పించడం జరిగింది, ఆ ఆధారాలతో పాటు మా హైకోర్టు అడ్వకేట్ జీడి రవితేజ పుల్లూరి స్వప్న తల్లి తండ్రి ఇద్దరు మాదిగ అనడానికి అనేక సాక్ష్యలతో కూడిన నివేదికను హైకోర్టుకు ఇవ్వడం జరిగింది గత కొన్ని రోజులుగా ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు జడ్జి శుక్రవారం జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న ఆమె బీసీ కాదని ఆమె మాదిగ కులానికి చెందిన వారని వారి తల్లి తండ్రి ఇద్దరు కూడా మాదిగ కులస్తులేనని హైకోర్టు తీర్పుని ఇవ్వడం జరిగింది. మాదిగలకు పదవులు వస్తే జీర్ణించుకోలేక పోతు న్నారు .ఇప్పటికైనా కొంతమంది కుట్ర దారులు బుద్ధి తెచ్చుకోవాలని కోరారు.మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా పుల్లూరి స్వప్న పదవీ బాధ్యతలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

హైకోర్టు తీర్పుతో పాలకవర్గం సంబరాలు... గతంలో ప్రకటించిన విధంగానే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పుల్లూరి స్వప్న సదానందం లనే హైకోర్టు ప్రకటించగా పాలకవర్గం సంబరాలు జరుపుకున్నారు. ఈ విషయంపై స్వప్న సదానందం మాట్లాడుతూ, న్యాయం గెలిచిందని మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పై దృష్టి పెట్టాలి

- గ్రామ సభలో రభస చేయడం సరికాదు.
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు

జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్): హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి గొప్పగా అభివృద్ధి చేస్తానని అప్పుడు మాట ఇచ్చి ప్రస్తుతం మాటను విస్మరించి శుక్రవారం హనుమకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ను విమర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు భారీ నీటిపారుదల శాఖ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సలమంద ఉత్తంకుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ అందుతున్నాయని ఏకకాలంలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ సన్నవు వడ్లకు 500 బోనస్ మహిళా సోదరీమణులకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఉచిత గ్యాస్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం ప్రభుత్వ ఉద్యోగస్తులకు వారు కోరుకున్న ప్రాంతాలకు ట్రాన్స్ఫర్స్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది టెట్టు పరీక్ష నిర్వహించి డీఎస్సీ ద్వారా ప్రభుత్వ టీచర్ ఉద్యోగాలు పోలీసు గ్రూప్ వన్ గ్రూప్ టు ద్వారా అనేక నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వాళ్లను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వము 9 సంవత్సరాల కాలంలో బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి డబల్ బెడ్ రూమ్ లు ఇంటికొక ఉద్యోగం దళితులకు మూడెకరాల భూమి దళితున్ని ముఖ్యమంత్రి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత వారికే దక్కింది ఇప్పటికైనా హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి తో సహా మంత్రుల వద్దకు వెళ్లి నిధులు తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అభివృద్ధి చేయకుండా ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని పద్ధతి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 86 మంది అధికారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు.జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అమలు చేసిన పథకాలను కెసిఆర్ ప్రభుత్వ పాలనలో కూడా అమలు చేయడం జరిగిందని, కెసిఆర్ ప్రభుత్వ పాలనలో అమలైన పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో అదేవిధంగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన మాటను వెంటనే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అందరిని ఒక దగ్గరకు పిలుచుకొని చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు

- గ్రామసభల ద్వారా ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలను నెరవేర్చ వరకు ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో ఎమ్మల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజక వర్గం లో మూడు మండలాల్లో గ్రామ సభలో పాల్గొనడం జరిగిందని,వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ లు పూర్తి చేస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందన్నారు.ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.గ్రామ సభల ద్వారా ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారు.నియోజకవర్గానికి 3500 ఇల్లు గ్రామానికి 20 ఇల్లు వస్తే వందల మంది అర్హుల జాబితా ఎందుకు ప్రకటిస్తున్నారని విమర్శించారు.ఆత్మీయ భరోసా పేరుతో భూమి లేని వారికి పన్నెండు వెలు ఎందుకు ఇవ్వడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చెయ్యాలని కోరారు.ప్రజల పక్షాన నిలబడి అడుగుతుంటే దాడులు చేస్తున్నారు కేసులు పెడుత అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార పక్షమో ప్రతిపక్షమో వాళ్ళకే అర్థం కావడం లేదు.కొన్ని టి వి చానెళ్లలో వస్తున్నట్టు నా మిద ఎవరు టమాటలతో దాడి చేయలేదు. అధికారుల మీద దాడి చేశారు.అధికారుల మీద టమాటలతో దాడి చేసే బదులు పెద ప్రజలకు పంచండి అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఏ ఒక్క గ్రామ సభ ప్రశాంతంగా జరగలేదని,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ లో.చేరిన బి అర్ ఎస్ నేతలు నా మో చేతి నీళ్లు తాగి లక్షలు సంపాదించిన వాళ్లేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు కొనగంటి సంపత్, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలా.. ఖాకీ క్యాంపులా?!

- గ్యారెంటీల గారడీలపై ప్రజా తిరుగుబాటు మొదలైంది
- కాంగ్రెస్ మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారు
- ఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి

కరీంనగర్, జనవరి 24(నినాదం న్యూస్): బూటకు హామీలిచ్చి అదికారం లోకి వచ్చినమోసకారి కాంగ్రెస్ సర్కారుపై ప్రజాతిరుగుబాటు మొదలైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో విలేకరులతో శాతరాజు యాదగిరి మాట్లాడుతూ గ్యారెంటీల గారడీ ప్రజలు గమనిస్తున్నారని,మొండి చెయ్యి చూపిన కాంగ్రెసు పార్టీ పై ప్రజలు ఆగ్రహంతో ప్రజా పాలన గ్రామసభలలో నాయకులను అధికారులు నిలదీస్తున్నారని ఇక కాలయాపనతో కాలం సాగదని పేర్కొన్నారు. అన్నీ అర్హతులు ఉన్నా గతంలో దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేర్లు రాలేదని లబ్ధి దారులుగా ఎంపిక చేసిన వారికీ ఎలాంటి రసీదు ఇవ్వలేదని ఈ దరఖాస్తులదందా నడవదని వ్యాఖ్యానించారు. ఈ ఆగ్రహ జ్వాల ఇక ఆగదని, నమ్మించి చేసిన నయవంచనకు సమాజం ఉపేక్షించదని చెప్పారు. రేషన్ కార్డులు రైతు భరోసా ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం ప్రభుత్వంనిర్వహిస్తున్న... గ్రామ సభలు కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే అని ఎద్దేవ చేశారు.ప్రభుత్వం జరుపుతోంది.. గ్రామసభలా లేక ఖాకీల క్యాంప్ అని నిలదీశారు. సంక్షేమ పథకాల కోసమా.. కాంగ్రెస్ కార్యకర్తల నిర్ధారణ కోసమా గ్రామసభలని ప్రశ్నించారు. ఖాకీల దౌర్జన్యాలు.. కాంగ్రెస్ నేతల బెదిరింపులతో గ్రామసభలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పోలీసు పహారాలో గ్రామలను నింపేసి గ్రామసభలా? ప్రశ్నించిన ప్రజలపై ఖాకీల జులుమే సమాధానమా? ఇదా.. మీరు చెప్పిన ప్రజా పాలనా? ఇదా.. మీరు చెప్పిన ఇందిరమ్మ పాలన? అని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టి కార్యకర్తలకు, ఇండ్లు ఉన్నవారికే ఇస్తుందని గరీబొల్లను పట్టించుకోరా అంటూ ధ్వజమెత్తారు...

అల్ఫోర్స్ స్కూల్‌లో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

కరీంనగర్, జనవరి 24(నినాదం న్యూస్): విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సామాజిక అవగాహన పెంపొందించాలని మరియు వారికి అన్ని రకాలుగా చేయూతనివల్సిన అవసరం ఎంతగానో ఉందని అదే విధంగా సమాజంలో బాలికల పాత్ర చాలా విశిష్టమైనదని మరియు వారిని అన్ని రకాలుగా సంరక్షించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ప్రైమరీ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ఆల్ అల్ఫోర్స్ నాలెడ్జ్ హబ్ మరియు జాతీయ బాలికల దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సంప్రదాయబద్ధంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా వాటిలోని విషయాలను సమగ్రంగా %ఉ% విశ్లేషణాత్మకంగా తెలియపరచినట్లయితే పలు విషయాలపై పట్టు సాధించిన వారే కాకుండా వివిధ రంగాలలో విజయాలను చాలా సులభంగా నమోదు చేసుకున్నందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.విద్యార్థులకు చిన్ననాటి నుండే పలు విషయాల పట్ల చాలా సమగ్రంగా విషయాలను తెలిసి తెలియపరచినట్లయితే పై చదువులలో వారికి విషయాలు చాలా సులభంగా అర్థమవడమే కాకుండా విజయాలను చాలా సునాయాసంగా నమోదు చేయగలుగుతారని చెప్పారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు ఇష్టమైన రంగాలలో విద్యను అందించి వారికి తగిన వనరులు కల్పించి విజేతలుగా తయారు చేయాలని సూచించారు ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు అన్ని వనరులను కల్పించినట్లయితే పలు రంగాలలో విజయం సాధిస్తారని చెస్, క్రికెట్ క్రీడలలో మనకు స్పష్టంగా తెలుస్తుంది అని చెప్పారు. వేడుకలలో భాగంగా జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలతో ఏర్పాటు చేసినటువంటి ముఖాముఖి కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడారు బాలికలు దేశ అభివృద్ధిలో చాలా కీలకమని వారికి విద్యతోపాటు అన్ని సదుపాయాలను కల్పించాలని సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్య కొరకు ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందించడమే కాకుండా అత్యధికంగా నిధులు కేటాయిస్తూ వారి పురోభివృద్ధికై శ్రమిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు కార్యక్రమాలు ముఖ్యంగా తెలంగాణ ఆహారం, తెలంగాణ గ్రామీణ ప్రాంత ముఖచిత్రం, తెలంగాణ కళలు, తెలంగాణ సాంప్రదాయ నృత్యాలు, "బాలికలే భావి పౌరులు", "బాలికలే దేశ భావి నిర్మాతలు", నాటికలు ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వారు హర్షం వ్యక్తం చేశారు,

అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, జనవరి 24(నినాదం న్యూస్): గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రె

మ్యాగీ నూడుల్స్
మళ్లీ తింటున్నారా?
ఇవి తెలుసుకోండి!

నూడుల్స్ అంటే పిల్లలతోపాటు పెద్దలందరికీ ఎంతో ఇష్టమైన వంటకం. వాస్తవానికి ఇది భారతీయ సాంప్రదాయ వంటకం కాకపోయినా అందరూ ఇష్టంగా తినడంతో వీటి వ్యాపారం బాగా పెరిగింది. రుచిగా ఉంటుందని ప్రతి ఒక్కరూ లాగించేస్తున్నారు. అయితే నూడుల్స్ తరుచుగా తినడంవల్ల అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎందుకంటే నూడుల్స్ లో ఆరోగ్యాన్ని పాడుచేసే హానికర పదార్థాలు ఉంటాయి.

మ్యాగీ నూడుల్స్‌లో ఉండే హానికర పదార్థాలు

అధిక సోడియం... మ్యాగీ నూడుల్స్‌లో సోడియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటు పెరగడానికి, మూత్రపిండాల సమస్యలకు దారితీస్తుంది. అధిక కార్బోహైడ్రేట్లు... మ్యాగీ నూడుల్స్‌లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటం వల్ల బరువు పెరుగుదల, మధుమేహం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ట్రాన్స్ ఫ్యాట్స్... మ్యాగీ నూడుల్స్‌లో ఉండే ట్రాన్స్ ఫ్యాట్స్ గుండె జబ్బులకు దారితీస్తాయి. కృత్రిమ రంగులు, రుచులు... మ్యాగీ నూడుల్స్‌లో ఉండే కృత్రిమ రంగులు, రుచులు ఆరోగ్యానికి హానికరం. ఇవి అలర్జీలు, అజీర్తి వంటి సమస్యలకు కారణమవుతాయి.

తరచూ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు

జీర్ణ సమస్యలు... మ్యాగీ నూడుల్స్‌లో పీచు పదార్థాలు తక్కువగా ఉండటం వల్ల అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. బరువు పెరుగుదల... వీటిల్లో ఉండే కేలరీలు అధికంగా ఉండటం వల్ల బరువు పెరుగుదలకు దారితీస్తాయి. అలాగే వీటిల్లో మరో హానికర ట్రాన్స్ ఫ్యాట్స్ గుండె జబ్బులకు ప్రధాన కారణం అవుతాయి. మధుమేహం... మ్యాగీ నూడుల్స్‌లో ఉండే అధిక కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిని పెంచి మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. రక్తపోటు... వీటిల్లో ఉండే అధిక సోడియం రక్తపోటును పెంచుతుంది. క్యాన్సర్ ప్రమాదం... కొన్ని అధ్యయనాల ప్రకారం, మ్యాగీ నూడుల్స్‌లో ఉండే కొన్ని రసాయనాలు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. ఇంట్లో తయారుచేసిన నూడుల్స్ తినాలి. బ్రౌన్ రైస్, కూరగాయలతో తయారు చేసిన సూప్, గోధుమ రొట్టె, పప్పులు లాంటివి తినొచ్చు. నూడుల్స్ తరుచుగా తీసుకోవద్దు.

బ్యాడ్ కొలెస్ట్రాల్
తగ్గించుకోవాలంటే
వీటి జోలికి వెళ్లొద్దు!



ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహారం ముఖ్యంగా మనం ఉపయోగిస్తున్న నూనెలు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతున్నాయి. ఇక చాలామంది కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలని అనుకుంటారు కానీ దాని కోసం ఏం తినాలి? ఏం తినకూడదు అనే విషయాలపైన శ్రద్ధ పెట్టరు. చెడు కొలెస్ట్రాల్ మన శరీర ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం వల్ల డయాబెటిస్, బిపి వంటి ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి.

చెడు కొలెస్ట్రాల్ తగ్గాలంటే ఈ ఆహారాలు తినొద్దు ఇక చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవాలి అనుకునేవారు ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. కొన్ని ఆహార పదార్థాల జోలికి అస్సలు వెళ్ళకూడదు. ఇక ఆ ఆహార పదార్థాలు ఏమిటి అంటే.. చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్న వారు ప్రాసెస్ చేసిన ఆహారాలను తినకూడదు. ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉండే సోడియం, సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రెడ్ మీట్, డీప్ ఫ్రై ఆహారాలు మంచిది కాదు నూనెలో వేయించినటువంటి ఆహారపదార్థాలను తినకూడదు. నూనెలో డీప్ ఫ్రై చేసిన ఆహార పదార్థాలలో సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉండటం వల్ల ఇవి కూడా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతుంది . ఇక రెడ్ మీట్ ను కూడా తినడం మంచిది కాదు. బీఫ్, పోర్క్, మటన్ లాంటి రెడ్ మీట్లో సంతృప్తకొవ్వు ఎక్కువగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ ను బాగా పెంచుతాయి. ఇవి తినకుండా ఉంటేనే మంచిది. ఇవి తింటే చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది వెన్న, చీజ్, క్రీమ్ వీటిలో కొవ్వు, సోడియం ఎక్కువగా ఉంటాయి. వీటిని కూడా తినకుండా ఉంటేనే మంచిది . ఇక చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు కూడా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. కేక్, కుకీస్ వంటి బేక్ చేసిన ఆహారాలలో ఉప్పు, క్యాలరీలు, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి కారణమవుతాయి. జంక్ ఫుడ్ తినడం ఏమాత్రం మంచిది కాదు.

బ్రేక్ ఫాస్ట్‌లో
ఇవి తింటే.!

చాలామంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీలు, దోసెలు, పూరీలు ఇలా రకరకాల ఆహార పదార్థాలను తింటూ ఉంటారు. ఇంకా మరికొంతమంది ఉదయం అల్పాహారం చేయకుండానే ఉంటారు. అయితే బ్రేక్ ఫాస్ట్ విషయంలో ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్త తీసుకోవాలి. బ్రేక్‌ఫాస్ట్ చేసేవారు ఉదయం ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకోవాలి. బ్రేక్ ఫాస్ట్ చేయనివారు కచ్చితంగా బ్రేక్ ఫాస్ట్ చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

బ్రేక్ ఫాస్ట్ విషయంలో జాగ్రత్త

సహజంగా బ్రేక్ ఫాస్ట్ అనగానే ఇడ్లీ, దోస, పూరి, వడ, ఉప్మా ఇలాంటివి గుర్తొస్తాయి. పూరి, వడ వంటి నూనెతో తయారు చేసే ఆహారాలు మన ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. ఇడ్లీ దోశలు కూడా వాటిని తయారు చేయడానికి బియ్యాన్ని ఉపయోగిస్తాం. కాబట్టి అవి కూడా మన ఆరోగ్యంపైన ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే ఉదయం బ్రేక్ ఫాస్ట్ విషయంలో మంచి ఆహారాన్ని తీసుకోవడానికి, పోషకాలను ఇచ్చే ఆహారాలను తీసుకోవడానికి ప్రయత్నం చేయాలి.

బ్రేక్ ఫాస్ట్‌లో ఇవి తినండి

అటువంటి ఆహారాలలో ముఖ్యమైనవి ఓట్స్. బ్రేక్ ఫాస్ట్ లో ఓట్స్ తీసుకుంటే ఆకలి తగ్గుతుంది ఇది మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూర్చి మన కడుపు నిండుగా ఉండేలా

చేస్తుంది. ఓట్స్ లో ఉండే పోషకాలు మన శరీరానికి ఎంతో దోహదం చేస్తాయి. బ్రేక్ ఫాస్ట్‌లో ఊతప్పం మంచి ఆహారంగా చెప్పవచ్చు. కూరగాయల ముక్కలు ఎక్కువ వేసి తయారుచేసే ఊతప్పం తింటే మంచిది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది.

ఇవి కూడా అల్పాహారంలో తింటే మంచిది

ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేయాలనుకునేవారు బ్రేక్ ఫాస్ట్‌లో అవకాడో ఉండేలా చూసుకుంటే మంచిది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి అంతేకాదు దీనిలో విటమిన్లు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో అదనపు కొవ్వును తగ్గించడమే కాకుండా ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో బెర్రీ ఫ్రూట్స్ తీసుకుంటే మంచిది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలోని కొవ్వును తగ్గించి శక్తిని పెంచుతాయి.

మిల్లెట్ ఆహారాలు బెస్ట్

బ్రేక్ ఫాస్ట్‌లో రాగి, జొన్న, మిల్లెట్ దోశలు, ఇడ్లీలు తినడం ఎంతో మంచిది. ఇవి గ్లూటెన్ రహితంగా ఉంటాయి. ఐరన్ తో నిండి ఉంటుంది. ఇక ఇటువంటి పదార్థాలను తినేటప్పుడు చట్నీల విషయంలో జాగ్రత్తగా ఎంపిక చేసుకొని తినాలి. ఫ్యాట్ ఎక్కువగా ఉండే చట్నీలను తినకూడదు. ఇక ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో చిలగడదుంపలను తీసుకుంటే మంచిది. చిలకడదుంపలలో ఫైబర్, విటమిన్‌లు ఎక్కువగా ఉంటాయి.

వీటిని బ్రేక్ ఫాస్ట్ లో తినండి

ఇక బ్రేక్ ఫాస్ట్ లో చియా సీడ్స్ తీసుకుంటే మంచిది. చియా సీడ్స్ లో ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి ఆకలిని తగ్గించి శక్తిని పెంచుతాయి. బ్రేక్ ఫాస్ట్ చేసేవారు ఈ లైట్ ఆహారాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు.

లాభాలకు బ్రేక్..
రియాల్టీ, హెల్త్‌కేర్ స్టాక్స్‌కు భారీ నష్టం..

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో రెండు రోజుల లాభాలకు శుక్రవారం బ్రేక్ పడింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ రోజంతా ఒడిదొడుకులను ఎదుర్కొంటూ చివరకు నష్టాలతో ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి నేపథ్యంలో రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, హెల్త్ కేర్ స్టాక్స్ పతనం అయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్లు కూడా నిధులు ఉపసంహరించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 329.92 పాయింట్లు (0.43శాతం) నష్టంతో 76,190.46 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 428.63 పాయింట్ల పతనంతో 76,091.75 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 113.15 పాయింట్ల పతనంతో 23, 092.20 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టర్బో, ఆల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ తదితర స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. మరోవైపు, హిందూస్థాన్ యూనీ లివర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, షాంఘై, హాంకాంగ్ మార్కెట్‌లు లాభాలతో ముగిస్తే, టోక్యో మార్కెట్ నష్టాలతో స్థిర పడింది. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.5,462.52 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.27శాతం పుంజుకుని 78.50 డాలర్లు పలికింది.

ఆ విమానాల్లో
30 కిలోల వరకు ఫ్రీ..
చిన్న పిల్లలుంటే మరో 10 కేజీలు!

AI Express: దేశీయ దిగ్గజ విమాన యాన సంస్థ ఎయిరిండియాకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మరోసారి బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ కస్టమర్ల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆఫర్లు తీసుకొచ్చే ఎయిరిండియా తాజాగా లగేజీపై ఆఫర్ ఇచ్చింది. విదేశీ ప్రయాణికులు ఉచితంగా అదనపు లగేజీని తీసుకెళ్లేందుకు అనుమతిస్తున్నట్లు ప్రకటించింది. పశ్చిమ ఆసియా దేశాలు, సింగపూర్‌కు ప్రయాణించే వారు ఆయా విమానాల్లో ఇకపై 30 కిలోల వరకు ఉచితంగా లగేజీ తీసుకెళ్లొచ్చని తెలిపింది.

పశ్చిమాసియా దేశాలు, సింగపూర్ వెళ్లే విమానాల్లో ఒక ప్రయాణికుడికి చెక్డ్ ఇన్ బ్యాగేజ్ కింద ప్రస్తుతం 20 కిలోల వరకు ఉచితంగా తీసుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పుడు దానిని 30 కిలోలకు పెంచుతున్నట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తెలిపింది. ఇక చిన్న పిల్లలతో ప్రయాణించే కుటుంబాలకు అదనంగా మరో 10 కిలోల వరకు ఉచిత లగేజీ అనుమతిస్తున్నట్లు తెలిపింది. అంటే పసికందులతో ప్రయాణించే వారు ఇకపై 40 కిలోల వరకు ఉచిత బ్యాగేజీ ఆఫర్ పొందవచ్చు.

‘ విమాన ప్రయాణికులు 7 కిలోల వరకు కేబిన్ బ్యాగేజీ తీసుకెళ్లొచ్చు. దాంతో పాటుగా ఇక నుంచి 30 కిలోల వరకు చెక్డ్ ఇన్ బ్యాగేజీని ఉచితంగా తీసుకెళ్లేందుకు అనుమతిస్తున్నాం. భారత్ నుంచి పశ్చిమ ఆసియా దేశాలు, సింగపూర్ దేశానికి నడిచే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లోనే ఈ అదనపు ఉచిత లగేజీ సదుపాయం వర్తిస్తుంది’ అని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపింది. ప్రస్తుతం భారత్‌లోని వివిధ నగరాల నుంచి పశ్చిమ ఆసియా నగరాలకు వారానికి 450 సర్వీసులు నిర్వహిస్తోంది ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్. అలాగే సింగపూర్‌కి వారానికి 26 సర్వీసులను నిర్వహిస్తోంది.

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఈ కొత్త ఏడాది సందర్భంగా ఫ్లాష్ సేల్ ద్వారా చాలా తక్కువ ధరకే విమాన టికెట్లు కల్పించిన సంగతి తెలిసిందే. జనవరి 13 వరకు బుక్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 30,2025 వరకు ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని చాలా మంది ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సంస్థలో కీలక మార్పులు చేసింది.

అదానీకి శ్రీలంక షాక్..
రూ.3800 కోట్ల డీల్ రద్దు.. పడిపోయిన షేర్లు!

అదానీ కంపెనీతో శ్రీలంక ప్రభుత్వం చేసుకున్న పవర్ పర్చేస్ డీల్ ఉపసంహరించుకుంది. ఈ డీల్ విలువ సుమారు రూ.3800 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈ క్రమంలో అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ స్టాక్ భారీగా పడిపోయింది. దీంతో నష్టాల్లో ముగిసింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దిగ్గజ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీకి శ్రీలంక ప్రభుత్వం షాకిచ్చింది. కీలక ఒప్పందాన్ని ఉపసంహరించుకుంది. ఈ క్రమంలో శుక్రవారం జనవరి 24 నాటి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు ఆరంభ లాభాలను కోల్పోవాల్సి వచ్చింది. మార్కెట్లు ముగిసే నాటికి ఇంట్రాడే హై స్థాయి నుంచి 6 శాతం మేర నష్టపోయాయి. చివరకు 2.06 శాతం నష్టంతో రూ.1009 వద్ద స్థిరపడింది. అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ స్టాక్ పడేలా చేసిన శ్రీలంక ప్రాజెక్ట్ ఏంటి? అదానీ గ్రీన్ స్టాక్ పని తీరు ఎలా ఉంది? అనేది తెలుసుకుందాం.

అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీతో శ్రీలంక ప్రభుత్వం పవర్ పర్చేస్ డీల్ చేసుకోవాలని భావించింది. దీని విలువ 440 డాలర్లుగా ఉంటుందని అంచనా. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.3800 కోట్లుగా ఉంటుంది. అయితే, శ్రీలకం ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిందన్న వార్తల నేపథ్యంలో ఆ ప్రభావం అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్‌పై పడింది. అదానీ గ్రీన్ షేరు శుక్రవారం రోజు బీఎస్ఈలో రూ.1039.5 వద్ద ప్రారంభమైంది. 4 శాతానికిపైగా పెరిగి ఇంట్రాడే హై స్థాయి రూ.1065.45ను తాకింది. డిసెంబర్ త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు ప్రకటించడంతో రాణించింది. అయితే ఆ వెంటే శ్రీలంక ప్రభుత్వం డీల్ ఉపసంహరించుకుందన్న వార్తలు అందడంతో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో ఈ స్టాక్ దాదాపు 6 శాతం పడిపోయింది.

శ్రీలంక లీడింగ్ బిజినెస్ న్యూస్ పేపర్ డైలీ ఎఫ్‌టీ కథనం ప్రకారం.. ఆ దేశ అధ్యక్షుడు అనురా కుమార దిస్సనాయకే నేతృత్వంలోని కేబినెట్ ఈ మేరకు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీతో డీల్ ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. ఈ డీల్‌లో భాగంగా మన్నార్, పూనెరిన్ ప్రాంతాల్లో విండ్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది. గత ఏడాదిలోనే అదానీతో డీల్ కుదుర్చుకోవాలని నిర్ణయించారు. అయితే ఆ తర్వాత అప్పటి ప్రెసిడెంట్ రనీల్ విక్రమసింగే ప్రభుత్వం మారిపోయింది. దీంతో దిస్సనాయకే వచ్చి 484 మెగా వాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు డీల్ ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది.

ఎన్నికల ప్రచారంలోనే ప్రస్తుత ప్రెసిడెంట్ దిస్సనాయకే ఈ డీల్ రద్దు చేసి శ్రీలంకలో పవన విద్యుత్తు వృద్ధి కోసం అంతర్జాతీయ టెండర్లు పిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన ఆయన నేతృత్వంలోని కేబినెట్ డిసెంబర్ 30నే ఈ డీల్ ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. అయితే, ఇప్పుడు ఆ వార్తలు బయటకు రావడంతో స్టాక్‌పై ప్రభావం పడినట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 మూడో త్రైమాసికంలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ రెవెన్యూ 2.33 శాతం పెరిగి రూ.2,365 కోట్లుగా నమోదు చేసింది. కంటపనీ నెట్ ప్రాఫిట్ 85 శాతం పెరిగి రూ.474 కోట్లుగా చూపించింది. ఈ క్రమంలో ఈ స్టాక్ రాణించింది. అయితే, శ్రీలంక డీల్ రద్దు వార్తలతో పడిపోయింది.

పోటీ పరీక్షల బేసిక్ ఫౌండేషన్ కోర్స్

దరఖాస్తు గడువు పొడగింపు

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగారెడ్డి

పెద్దపల్లి,జనవరి24(నినాదం):పోటీ పరీక్షల బేసిక్ ఫౌండేషన్ కోర్స్ దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడిగించారని ఆసక్తి గలవారు దరఖాస్తు చేసు కోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో ఫిబ్రవరి 15 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు జత పరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన

ఐపీఎస్ పాఠశాల విద్యార్థి

అభినందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్): జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికై న ఐపిఎస్ పాఠశాల విద్యార్థిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రా వులు అభినం దించారు.ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టేబు ల్ టెన్నిస్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జా తీయస్థాయి పోటీలకు సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఐపీఎస్ పాఠశాల విద్యార్థి సంప్రీత్ఎంపి కై,ఫిబ్రవరి మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ నుంచి పాల్గొనను న్నాడు.జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి టేబు ల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజ య్,ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ ఎ మ్మెల్యే, ఎమ్మెల్సీని కలవగా ఎమ్మెల్యే విజయ ర మణారావు,ఎమ్మెల్సీ భానుప్రసాద్రావు విద్యార్థిని సంప్రీత్ ను అభినందించి సత్కరించారు. ఈ కా ర్యక్రమంలోస్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల ర వీందర్, అసోసి యేషన్ ఉపాధ్యక్షులు పల్ల సురేష్, కోశాధికారి గోపికృష్ణ,సహాయ కార్యదర్శి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడ్డ గ్రామ కార్యదర్శి

కారోబార్లపై చర్యలు తీసుకోవాలి

మంథని జనవరి 24 (నినాదం న్యూస్):మంథని మండలంలోని సూర య్యపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడ్డ గ్రామ కార్యదర్శి జైపాల్ కారోబార్ చందా రాజయ్యలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఎస్సీ మాల కులస్తులు ఆర్డీవో,మంథని ఎంపీడీవో కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పథకాల కోసం సర్వే చేస్తున్నప్పుడు అనర్హులకు లబ్ధి చేకూరే లాగా ఫోటోలు తీశారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో లేని వాళ్లకు సొంత బిల్డింగ్లు ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగులకు మృతి చెందిన వారికి వేరే రాష్ట్రంలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం అనేక అనుమా నాలకు తావిస్తుందన్నారు. రేషన్ కార్డులు ఎంపిక విషయంలో సైతం ఇదేవిధంగా అక్రమాలకు తెరలేపారని వివరించారు. వెంటనే సూర్య పల్లి గ్రామంలో రి సర్వే చేపించి అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలాగా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హులకు లబ్ధి చేకూరేలాగా వ్యవహరించిన గ్రామ కార్యదర్శి కారోబార్లపై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ల వెంకన్న ,జంజర్ల రాజు ,జంజర్ల గట్టయ్య ,ఆర్ల లింగయ్య ,జంజర్ల మల్లేష్ ,జంజర్ల వెంకన్న ,జంఝర్ల చిన్న మల్లయ్య ,ఆర్ల కార్తీక్, సతీష్ ,జంజర్ల శంకర్ లతోపాటు పలువురు ఉన్నారు.

పీ ఆర్ ఓ ఎంపిక పట్ల హర్షం

8ఇంక్లైన్ కాలనీ, జనవరి 24, నినాదం న్యూస్: 8 ఇంక్లైన్ కాలనీ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు అనంతుల రాజును గోదావరిఖని వాసవి క్లబ్ పి ఆర్ ఓ గా ఎంపిక చేయడం పట్ల 8 ఇంక్లైన్ కాలనీ ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు, హర్షం వ్యక్తం చేసిన వారిలో సంఘ నాయకులు చంద్ర ప్రకాష్, గజవాడ అశోక్, సంకిస సతీష్, కుమార్, పల్లెపాటి సత్యనారాయణ, తాటిపల్లి దేవయ్య, చిట్టి మల్ల రాజేందర్, చిట్టిమల్ల జయరాజ్, కోలేటి సంపత్, రాచర్ల సత్యనారాయణ, గంప శ్రీనివాస్, కే సత్తయ్య, సంపత్ , నాగరాజు, నవీన్, గుండ అశోక్, కైలాస సాంబమూర్తి, తాటిపల్లి శ్రీను, సందీప్ ఉన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

- మెగా రక్తదాన శిబిరం

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్): ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడా లని అసిస్టెంట్ డైరెక్టర్ డిసిఏ కరీంనగర్, శ్రీనివాసులు, డ్రగ్ ఇన్ స్పెక్టర్ చందన పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యా లయంలో ఏఐఓసిడి అధ్యక్షుడు షిండే జన్మదినం పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. జిల్లాలోని మెడికల్ షాప్ యజమానులు, ఫార్మసిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తలసే మియా వ్యాధిగ్రస్తులు గర్భిణులు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారని పేర్కొన్నారు. రక్తదానం చేయడంతో వారి ప్రాణాలను కాపాడగలుగుతామని పేర్కొ న్నారు. స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం చేయడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఆసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, జనరల్ సెక్రెటరీ తోకలు సుధాకర్, ట్రెజరర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి పరిసరాలను

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సుల్తానాబాద్ సి.హెచ్.సి పరిధిలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించాలి
- అర్హుల వివరాలు ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలి
- సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నా రు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తా నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కా ర్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసు పత్రిలో ఉన్న గైనిక్ రూమ్, జనరల్ వర్డ్, ఓపి రూ మ్స్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. టి- హబ్ కు ప్రతి రోజు ఎన్ని శాంపిల్స్ పంపుతున్నారు, ఫలితా లు ఎంత సేపటిలో వస్తున్నాయి వాటి వివ రాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఓపి సమయా ల్లో వైద్యు లు ఆసుపత్రిలో అందుబాటులో ఉండా లని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే సిబ్బంది కి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నా రు.సుల్తా నాబాద్ ఆసుపత్రి పరిధిలోని కొలనూరు, ఎలిగేడు, గర్రెపల్లి, జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాల కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించాలని క లెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వ హణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ఆసు పత్రి ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండలం లోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలిం చి, జనవరి 26 నుంచి అమలయ్యే నూతన పథ కాల లబ్ధిదారుల వివరాలు ఆన్ లైన్ ఎంట్రీ ప్రక్రి యను పరిశీలించారు.ఆన్ లైన్ లో వివరాల న మోదు ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని అన్నారు. గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి అర్హత ఉంటే పథకాల లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. ప్రాథమిక జాబితాలో వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో విచారణ చేయాల ని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీ డీవో దివ్య దర్శన్ రావు, సుల్తానాబాద్ ఆ సుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.

తనయుడు చేతిలో తండ్రి హతం

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం - మంచిర్యాల జిల్లాలో దారుణం..

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 24, (నినాదం): కుటుంబ కలహాల నేపథ్యంలో తనయుడు చేతిలో తండ్రి హతమయ్యాడు. ఈ సంఘటన కలకలం రేపింది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థాని కులు, ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆవిడపు రాజన్న(45) ఆటో నడుపుతూ జీవన సాగిస్తున్నాడు. తనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం జరిగింది. రాజన్న ఓ మహిళతో కొంత కాలంగా వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీంతో భార్యతో తరచూ గొడవ పడేవాడు. ఇటీవల కుమారుడిపై దాడి చేశాడు. తన ప్రవర్తన మార్చుకోవాలని తల్లి, కుమారుడు ఎంత చెప్పినా తన ప్రవర్తన మార్చుకో లేదు. దీంతో భార్య, కుమారుడు నస్పూర్ లో ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లారు. తండ్రి తన పద్ధతి మార్చుకోకపోవడంతో కుమారుడు చంపా లని పన్నాగం పన్నాడు. కుమారుడు గురువారం అర్ధరాత్రి ఇద్దరు స్నేహితులతో కలిసి స్వగ్రామంలో వున్న తండ్రి వద్దకు వెళ్లారు. తండ్రి కుమారుల మధ్య మాట మాట పెరిగింది. పట్టరాని కోపంగా మారడంతో కుమారుడు కత్తితో తండ్రి మెడపై కత్తితో కోసి హత్య చేశాడు. దీంతో అతను అక్కడి కక్కడే మృతిచెందాడు. సాయి సిద్ధార్థ తన తండ్రి ఆటో తీసుకొని జైపూర్ పోలీస్ స్టేషన్లో లొంగిపో యాడు. స్నేహితులు ఇద్దరు పరారీలో ఉన్నారు. సంఘటన స్థలాన్ని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

మంథని జనవరి 24(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని పట్టణానికి చెందిన చింతపట్ల బుచ్చయ్య గుండె వైద్య చికిత్సకు సంబంధించి 3 లక్షల 25వేలు ఎల్ ఓ సి మంజూరు చేయించారు. చింతపట్ల బుచ్చయ్య నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 3 లక్షల 25 వేల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఎసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

బీసీల అభ్యున్నతికి ఆనాడే ఆలోచన చేసిన కర్పూరీ ఠాకూర్

- సీఎం పదవి నుంచి తొలగించిన పోరాటం ఆపలేదు
- మహనీయులకు నివాళి అర్పించడమే బాగ్యంగా బావించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని జనవరి 24(నినాదం న్యూస్): బీసీల అభ్యున్నతి కోసం ఆనాడే ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి కర్పూరి ఠాకూర్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీహార్ మాజీ ముఖ్య మంత్రి కర్పూరి ఠాకూర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మంథని పట్టణం లోని రాజగృహాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమం త్రిగా కొనసాగిన కర్పూర్ ఠాకూర్ తన సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పిం చాడని అన్నారు. బీసీల కోసం ఆనాడు గొప్పగా ఆలోచన చేసిన క్రమంలో ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించారని, అయినా తన పోరాటం ఆపలేద న్నారు. బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలనే పోరాటాన్ని బీసీ కమీషన్ చైర్మన్గా ఉన్న బీపీ మండల్ స్ఫూర్తిగా తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు కల్పిం చారని ఆయన గుర్తు చేశారు. ఈనాడు కేంద్ర ప్రభుత్వంలో ఓబీసీ రిజర్వేషన్ ద్వారా లబ్ది పొందడానికి ముఖ్యకారణం కర్పూరీ ఠాకూర్ అనే విషయాన్ని ఓబీసీలు గమనించాలన్నారు. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఆయనకు బారత రత్న ఇచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అంటే తెలియని కుటుంబం నుంచి వచ్చిన ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగుతూ సమాజం కోసం ఆలోచన చేశారన్నారు. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన నాయకుల వర్ధంతి, జయంతిల్లో వారిని స్మరించుకోవడం బాధ్యతగా గుర్తించాలని, మహనీయులకు నివాళులు అర్పించడం మన బాగ్యంగా బావించాలన్నారు. ఇప్పటికి రిజర్వే షన్లు వచ్చినా ఇంకా బీసీలు, ఎస్సీలు అణగారిని వర్గాలోనే ఉంటున్నారని, ప్రభుత్వాలు ఎన్నికల కోసం ఆలోచన చేయకుండా బీసీలు, ఎస్సీల అభ్యున్నతి కోసం పనిచేయాలని ఆయన హితవు పలికారు. కర్పూరి ఠకూర్ ఆశయ సాధన కోసం మంథనిలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని, ఆయనతో పాటు సాహూమహారాజ్, కాన్షీరాంలాంటి మహనీయుల విగ్రహాలను సైతం నెలకొ ల్పుతామని, మహనీయుల చరిత్రను చాటి చెప్తామని ఆయన స్పష్టం చేశారు.

విద్యుత్ ఆర్టిజన్స్ ను కన్వర్షన్ చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్

మంచిర్యాల ప్రతినిధి జనవరి 24, (నినాదం న్యూస్) : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను సంస్థలో కన్వర్షన్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ డిమాండ్ చేశాడు. శుక్రవారం విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లు తమను సంస్థలోకి కన్వెన్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ గత అయిదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని అన్నారు. గతంలో కూడా ఆర్టిజన్లు సమ్మె చేసిన సమయంలో అప్పటి ప్రభుత్వం కన్వెన్షన్ చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగులను మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఆర్టిజన్ల డిమాండ్ల నెరవేర్చే వరకు వారికి అండగా ఉంటామని వారి తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, నాయకులు వెంకట కృష్ణ, ఎనగందుల కృష్ణ మూర్తి, బెల్లంకొండ మురళి మరియు తదితరులు పాల్గొన్నారు

సీఎంను కలిసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 24 (నినాదం): సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన విజయవం తంగా పూర్తి చేసుకుని శుక్రవారం తిరిగి రాష్ట్రానికి వచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి నివాసంలో మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

అభివృద్ధి పనులను సకాలంలో

పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,జనవరి24(నినాదం): పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.శుక్రవారం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు,పాఠశాలల మరమ్మతు,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు,రెసిడెన్షి యల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఈ పనులకు సంబంధించి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావే శంలో ఈ.ఈ.పంచాయతీరాజ్ గిరీష్ బాబు,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

పెద్దపల్లి,జనవరి24(నినాదం): సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని శుక్రవారం ప్రకటనలో తెలిపారు.రంగంపల్లి మరియు పెద్దపల్లి టౌన్,గుండమ్మ కట్ట 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా పెద్దపల్లి టౌన్,రంగంపల్లీ,చందపల్లి, నిట్టూర్,నిమ్మనపల్లి,పెద్దబొంకూర్, పెద్దకల్వల,సమయము ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలుగుతుందని సహాయక ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.వినియోగదారులు సహకరించాలని అయన కోరారు.

కొత్త పట్టాదారుల వివరాల సేకరణ

కొమురం భం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 24(నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గుడ్లబోరి, గురుడుపేట గ్రామాల గ్రామాల రైతువేదికల్లో శుక్రవారం రైతులకు వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు భరోసా పథకానికి కొత్త గా పట్టాలు పొందిన రైతుల వివరాలు సేకరించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారులు చౌదరి అంజన్న, రామిళ్ళ రేష్మిత తెలిపారు. ఈ పథకా నికి 01జనవరి2025 లోపు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు అందరు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు. రైతులు అప్లికేషన్ తో పాటు ఆధార్, పట్టా బుక్, బ్యాంకు అకౌంట్ బుక్, జిరాక్స్ కాపీలు ఇవ్వా ల్సిందిగా వారు తెలిపారు. గతం నుంచి రైతు బందు (రైతు భరోసా) పొందుతున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు చౌదరి అంజన్న, రామిళ్ళ రేష్మిత మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మర్వాడీ యువ మంచ్ రక్తదాన శిబిరం

కొమురం భం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 24(నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణ మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా ఘఢ్ చందూర్ పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జాతీయ అధ్యక్షులు జగన్నాథ్ షిండే జన్మదిన సందర్భంగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు మాట్లాడుతూ.. ఏఐఓసిడీ ఆధ్వర్యంలో ఈ ఒక్క రోజే 75 వేల యూనిట్ల రక్తం సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 80 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ యువ మంచ్ అధ్యక్షులు అరుణ్ లోయా, సభ్యులు విపిన్ జైన్, బ్లడ్ కన్వీనర్ మురళీకృష్ణ ఝావర్, కో కన్వీనర్ కపిల్ సోని, ఏఐఈ డీసీ చంద్రపూర్ అధ్యక్షులు భంటీ భవ్, తదితరులు పాల్గొన్నారు.

సేవలకు.. ఇక సెలవు

- పాలక వర్గ సభ్యులకు ఘన సన్మానం

- 26తో ముగియనున్న పదవీ కాలం

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 22(నినాదం న్యూస్): నస్పూర్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ఈ నెల 26న ముగియ నుంది. పురపాలక సంఘం కార్యలయంలో ఈనెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవంలో జెండా వందనం కార్యక్రమంలో అధికారికంగా పాలకవర్గ సభ్యులు చివరిసారిగా పాల్గొననున్నారు. దీంతో శుక్రవారం నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సతీష్ ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ అందరి సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి - ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జనవరి24 (నినాదం): బాలికలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని,బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక,మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలను సంరక్షించాలని, వారిని చదివించాలని బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూభవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు,క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావోకు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బొర్డుపై కలెక్టర్ సంతకం చేశారు.ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు.కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాలిందిని, జిసిడిఓ జి. కవిత, పెద్దపల్లి సీడీపీవో కె.కవిత, సంపద కుమారి,అంగన్వాడీ సూపర్వైసర్లు ప్రేమలత, పుష్పాలత, డిసిపిఓ పి.కమలాకర్, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె.అనిల్, సఖి కోఆర్డినేటర్ డి.స్వప్న, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ బి.ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, అకౌంటెంట్ సమత, ఐసిపిఎస్, సఖి బృందాలు పాల్గొన్నారు.

పెద్దపల్లి పెద్దన్న.. బిరుదు : పెద్దపల్లి ఎమ్మెల్యే

సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్): పెద్దపల్లి పెద్దన్న... బిరుదు.బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందిన రాజమల్లు ని చిరాస్మరణీయులుగా ప్రజల్లో నిలిపేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు తన సొంత ఖర్చులతో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద స్వర్గీయ బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు చౌరస్తాలో బిరుదు విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతిని ధులతో నాయకులతో, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్ రావుతో కలిసి ఆవిష్కరించిన అనంతరం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకు ముందు సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ సమీపంలో రాజమల్లు స్మృతి వనం వద్ద ఆయన కుటుంబ సభ్యులతో నియోజకవర్గ నేతలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక సాయి రాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో నాయకులతో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు చందు పట్ల రాంరెడ్డి, కోరుకంటి చందర్ తో, కాంగ్రెస్ నాయకులతో బిరుదు కుటుంబ సభ్యుల తో కలిసి బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లుకు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు.రాజకీయంగా ఎన్నో ఒడిదొడు గులకుగురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు.తన గెలుపులోను రాజమల్లు కీలక పాత్ర పోషించారని, కానీ కొద్దిరోజులకే ఆయన అకాల మరణం పొందడం తనను ఎంతో బాధించిందన్నారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆలోచనలనుఅనుసరిస్తామన్నారు. ఆ యన కుటుంబానికి రాజకీయంగా తాను, తమ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్షి రాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీల చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కోఆర్డినేటర్ కందుకూరి ప్రకాష్ రావు, ఆకుల నర్సయ్య, దామోదర్ రావు,చిలుక సతీష్,వేగోళం అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు,కౌన్సిలర్లు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలోనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నినాదం నిఖార్సైన వార్తలకు

నిలువుటద్దం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్): నిఖార్సైన వార్తలకు నిలువుటద్దంగా నినాదం దినపత్రిక నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు అన్నారు.నినాదం భూపాలపల్లి జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం కలెక్టర్,ఎస్పీ వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నినాదం దినపత్రిక నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రజల హక్కుల కోసం పోరాడే పత్రికలకు సమాజంలో ఎక్కువగా విలువ ఉంటుందని అటువంటి కోవలోకి నినాదం పత్రిక వస్తుందని కొనియాడారు. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలువాలని, అలా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో నినాదం పత్రిక ముందువరుసలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో నినాదం మరింత ముందు వరుసలో నిలుస్తూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సంపత్ రావు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అజ్మీరా డాకు నాయక్, భూపాలపల్లి ఆర్పీ ఇంచార్జి నరేందర్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేటి ఓటరు అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్): జాతీయ ఓటర్లు దినోత్సవాన్ని పురస్కరించుకుని 25వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే ఓటరు అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.ఈ అవగాహన ర్యాలీలో భూపాలపల్లి ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డిఓ, సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు పట్టణ ప్రజలు, విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ర్యాలీ అనంతరం ఐడిఓసి సమావేశపు హాలులో 11 గంటలకు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడిరచారు.

ఏదీ రాసుకుంటారో రాసుకోండి : సారా అలీఖాన్

బాలీవుడ్ నటి, సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ ఎప్పుడు హాట్ టాపిక్గా నిలుస్తుంటుంది. ఆమె నటన పరంగా పర్వాలేదు. సోషల్ లైఫ్ లో మాత్రం అల్వేస్ ట్రెండిరగ్. ఆమె జెన్ జీ నటి. ఆమె బిహేవియర్ కూడా అలాగే ఉంటుంది. పార్టీస్, ఫ్రెండ్స్, ట్రిప్స్, యాక్సెంట్ అని డిఫరెంటే. అయితే ఆమె ట్రిప్స్ కు రెగ్యులర్ వెళ్లే విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమె డేటింగ్ లైఫ్ పై అనేక వార్తలు ప్రచారం అవుతుంటాయి. మరి తాజాగా ఓ ఆసక్తికర ఘటన జరిగింది. అదేం టంటే..సారా అలీ ఖాన్ ఎంత పెద్ద మహాశివుడి రీసెంట్గా బజ్వా, సారాల రిలేషన్షిప్ గురించి అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై బజ్వా స్పందిస్తూ..''ఎవరు ఏది రాయాలి అనుకుంటే అది రాస్తారు. అది వారి డ్యూటీ. ఎవరు చేయాల్సిన పనిపై వారు దృష్టి సారించడం మంచిదే.

బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

రాంచందర్ తో ప్రాణహాని ఉంది - పోలీసులకు బాధితుడు రాజ్ కుమార్ ఫిర్యాదు

మేడ్చల్ ప్రతినిధి,జనవరి 24(నినాదం): మాజీ సైనికుల భూమి కాజేసేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిపై రాచకొండ కమిషనరేట్ పోలీసులు కేసునమోదు చేసారు.

వివరాలిలా ఉన్నాయి...

ఎక్స్ సర్వీస్మెన్ కోటా కింద తన తాత అయిన బట్టు జాన్ బిన్నికి ప్రభుత్వం ఇచ్చిన భూమి విషయంలో తాటి రాంచందర్ అనే వ్యక్తితో తమ కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడకు చెందిన అజిత్ రాజ్కుమార్ జవహర్ నగర్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన తాత బట్టు జాన్ బిన్నికి 1964లో ఎక్స్ సర్వీస్ మెన్ కోటా కింద సర్వే నంబర్ 376, 349. 327లలో 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఆ భూమిలో 14 ఎకరాలు ఎంక్రోజ్ మెంటు కాగా, 1.4 ఎకరం భూమిలో హద్దు రాళ్లు పాతుకుని ఫెన్సింగ్ చేసుకున్నట్లు తెలిపారు. గత ఏడు సంవత్సరాల క్రితం మనోహార్ అనే వ్యక్తి తమ భూమిలో అక్రమంగా ప్రవేశించి తమపై దౌర్జన్యం చేశాడని, అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు తర్వాత అటువైపు మనోహార్ రాలేదని, అయితే ఈ నెల 20న తమ భూమిలో గది నిర్మాణం చేస్తున్న క్రమంలో రాత్రి సమయంలో రాంచందర్తో పాటు మరి కొంత మంది నిర్మాణ పనులను అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురి చేశారన్నారు. నిర్మాణంలో ఉన్న బేస్ మెంట్ను సైతం కూలగొట్టి ఈ భూమి తమదని, ఈ భూమిలో నిర్మాణం చేస్తే చంపేస్తామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు రామచందర్తో తమ కు ప్రాణహాని ఉందని, ఈ విషయంపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వారు ఫిర్యాదులో కోరారు.

రెవెన్యూ నుండి స్పష్టత రాగానే తదుపరి చర్యలు తీసుకుంటాం : సైదయ్య జవహర్ నగర్ సిఐ

ఈ విషయమై స్థానిక సిఐ సైదయ్యను వివరణకోరగా, తమకు వచ్చిన ఫిర్యాధుమేరకు నిందితుడు రాంచందర్ పై కేసునమోదుచేసామని ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని తెలిపారు. సదరు అంశంపై పూర్తి నిర్ధారణకోసం రెవెన్యూకు రాసామని స్పష్టతరాగానే తదుపరిచర్యలు తీసుకుంటామన్నారు.

కాలేజీలకు డుమ్మాకొట్టి ఆడిటోరియంలకు వెళ్లేదాన్ని

తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న నటీమణుల్లో ఒకరు సాయిపల్లవి. ఈ భామ తాను చదువుకున్న కోయంబత్తూరులోని ఎవిలా స్కూల్ వార్షికోత్సవాన్ని ముఖ్యఅతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంది. ఈవెంట్లో సాయిపల్లవి మాట్లాడుతూ.. నేనిక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. కేవలం నా జ్ఞాపకాల వల్ల మాత్రమే కాదు.. నా స్కూల్ టైంలో ఎక్కువగా ఈ ఆడిటోరియంలోనే ఉండేదాన్ని. క్లాస్కు డుమ్మా కొట్టి.. ఇక్కడికొచ్చి డ్యాన్స్ చేసేదాన్ని. నేను చాలా ఇంటెలిజెంట్ స్టూడెంట్నని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. నేను కేవలం అటెండెన్స్ ఇచ్చేసి.. ఇక్కడే రోజంతా ప్రాక్టీస్ చేసేదాన్ని. కానీ అప్పుడు నాకా విషయం తెలియదు.. నాకిప్పుడు తెలిసిందేంటంటే.. నిజానికి నేనేం చేస్తున్నానో టీచర్లకు బాగా తెలుసు. వాళ్లు అలా చేయడం వల్ల చాలా యంగ్ ఏజ్లోనే నాకు స్టేజ్ ఫియర్ పోయింది. నేనిక్కడి దాకా వచ్చేందుకు నాకు సపోర్ట్గా నిలిచారంటూ చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఆందోళన కలిగించే విషయాలు చాలా ఉన్నాయి. నేను చిన్నప్పుడు ఉన్నదానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ విషయాలు మన దృష్టి మరల్చుతున్నాయి. మీరు నిజంగా ఎవరో తెలుసుకోవడానికి మీతో మీరు సంభాషించుకోవాలని సూచించింది సాయిపల్లవి. ఇష్టంగా డ్యాన్స్ చేయడం, మెడిసిన్ చేయడం, మంచి మనిషిగా ఉండటం అంటే ఏమిటో తెలుసుకోవడం, క్రమశిక్షణ వల్ల నాకు లభించిన ప్రతిదాన్ని నేను పొందుతాను. పిల్లలతో నా పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది చివరలో మళ్లీ స్కూల్కు వస్తాను.. అని చెప్పింది సాయిపల్లవి.

కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హారర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ప్రాంచైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ప్రాంచైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్చాట్లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్తో రాబోతుందని ఇన్సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.

జాన్వీతో పుష్ప 3లో స్పెషల్ సాంగ్..!



దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అయి తే ఈ సినిమా ఆమెకి డ్రీమ్ కాలేకపోయింది. ఆమె పాత్రకు సిని మాలో పెద్ద స్కోప్ లేకపోవడంతో సినీ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ఆమె సొగసు, డాన్సులకు మాత్రం ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తో పాటు చరణ్-బుచ్చి బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'పెద్ది' సిని మాలో నటిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియా ఛానెల్ 'పుష్ప' మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో మాట్లాడుతూ 'పుష్ప 3'లో స్పెషల్ సాంగ్ ఎవరు చేయనున్నారని ప్రశ్నించాడు. దీనికి దేవి సమాధానమిస్తూ.. ''పుష్ప 2'లోని కిస్సిక్ పాటలో ఎవరు నటిం చినా అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అవుతారని మాకు ముందే తెలుసు. శ్రీలీల అద్భుతమైన డ్యాన్సర్ కాబట్టి ఆమెను తీసుకుంటే బాగుంటుందని మేకర్స్కు చెప్పాను. ఇక పుష్ప 3 సినిమాలో ఐటెమ్ సాంగ్లో కనిపించేవారి గురించి ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకుంటారు. పాట ఆధారంగా హీరోయిన్ను ఎంపిక చేస్తారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741